
» సంపుటి 1, సంచిక 5

# న్యూ ఇండియా సమాచార్

» సెప్టెంబర్ 1-15, 2020
ఉచిత పంపిణీ కోసం



## ఆత్మ నిర్భర్ భారత్
## నూతన అభివృద్ధి మంత్రం





# స్వాతంత్ర్య దినోత్సవ గాథ

కరోనా సంక్షోభం నేపథ్యలో జరిగిన 74వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశాన్ని సరికొత్త అభివృద్ధి పథంలో నడపటానికి ప్రతినబూనారు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం

క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయండి



న్యూ ఇండియా
సమాచార్

» సంపుటి 1 సంచిక 5,
» ఆగస్టు 1-15, 2020

**సంపాదకుడు**
కె.ఎస్. ధత్వాలియా, పిడిజి, పిఐబి, న్యూఢిల్లీ

**కన్సల్టింగ్ ఎడిటర్**
వినోద్ కుమార్

**అసోసియేట్ ఎడిటర్**
శరత్ కుమార్ శర్మ

**సీనియర్ ఆర్టిస్ట్**
రవీంద్ర కుమార్ శర్మ

**ముద్రణ, ప్రచురణ**
సత్యేంద్ర ప్రకాష్, డిజి, బిఒసి
ఆన్ బిహాఫ్ ఆఫ్ బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్

Printed at: Infinity Advertising Services Pvt. Ltd.
FBD-One Corporate Park, 10th floor, New
Delhi-Faridabad border, NH-1, Faridabad-121003

**ప్రచురించిన వారు** బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్,రెండో అంతస్తు, సూచనా భవన్, న్యూఢిల్లీ -110003

NEW INDIA SAMACHAR

ఆర్ఎన్ఐ దరఖాస్తు నంబర్ DELTEL/2020/78829

# విషయసూచిక



## ముఖచిత్ర కథనం
## #ఆత్మ నిర్భర్ భారత్
### నూతన అభివృద్ధి మంత్రం

ప్రధాన మంత్రి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం

| పేజీ: 18-25

## ఇంజనీరింగ్ అద్భుతం



రూ. 1742 కోట్లతో గాంధి సేతు రూపురేఖల మార్పు

| పేజీ: 6-7

## నిజాయితీకి నీరాజనం

పారదర్శక పన్నుల విధానం నిజాయితీపరులకు గౌరవం

| పేజీ: 10-11

## లోపలి పేజీల్లో


| | |
|---|---|
| సంపాదకీయం | 2 |
| ఇంటర్నెట్ | 3 |
| సంక్షిప్త వార్తలు | 4-5 |
| సామాజిక సమస్యలు/వృత్తికళాకారుల సాధికారత | 8 |
| స్వచ్ఛ భారత్/లక్ష్య సాధన దిశలో | 9 |
| వ్యవసాయం/రైతులకు చేయూత | 12-13 |
| విద్య/అందరికీ అవకాశం | 14-15 |
| రాష్ట్రపతి ప్రసంగం | 16-17 |
| అభివృద్ధి గాధ/చేనేత రంగం | 30-31 |
| కరోనాపై యుద్ధం | 32-33 |
| రక్షణ రంగం | 34 |
| మంత్రిమండలి నిర్ణయాలు | 35 |
| సానుకూల దృక్పథం/మారుతున్న భారత్ | 36 |


## పేదలకు సాధికారత

సమూల మార్పుకు నాంది ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన

| పేజీ: 26-29

# సంపాదక లేఖ

గత సంచికకు ప్రోత్సాహకరమైన ప్రతిస్పందన కనబరచినందుకు పాఠకులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. 74వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని నరేంద్ర మోదీ జాతినుద్దేశించి చేసిన ప్రసంగాన్ని ఈ తాజా సంచిక విస్తృతంగా అందిస్తుంది.

అన్ని రకాల అవరోధాలూ, సవాళ్ల మధ్య ప్రపంచం కోసం తయారుచేద్దాం అనే నినాదంతో కరోనా సంక్షోభ నేపథ్యంలో సైతం భారత్ తాను ఇచ్చిన స్వయం సమృద్ధ భారత్ (ఆత్మ నిర్భర్ భారత్) పిలుపుకు స్పందించిన తీరు ప్రధాని వివరించారు. ఈ సంచికలో ప్రధాన పథకంగా 'జన్ ధన్ యోజన' గురించి సవివరమైన నివేదిక ఉంది. 2014 ఆగస్టు 28న ప్రధాని ప్రారంభించిన ఈ పథకం లబ్ధిదారుల సంఖ్య ఇప్పటికే 40 కోట్లు దాటింది. భారత జౌళి రంగం కోవిడ్-19 సంక్షోభ సమయంలో 2 కోట్లకు పైగా మాస్కులు తయారు చేయటం ద్వారా సమస్యను ఒక అవకాశంగా మార్చుకున్న ఘనత విజయగాథ గురించి కూడా ఈ సంచిక ప్రచురించింది.

విజేతల విభాగంలో మరికొందరితోబాటు ఈ సారి లద్దాఖ్ కు చెందిన కుంజెస్ ఆంగ్మో స్థానం దక్కించుకున్నారు. స్థానిక పాష్మినా లాంటి హస్తకళలకు, ఉన్ని ఉత్పత్తులకు ఆమె అంతర్జాతీయ వేదిక కల్పించిన ఘనత ఆమెది. వ్యవసాయ రంగం ఎదుగుదల మీద, పన్ను చెల్లింపుదారుల కోసం యాప్ ఆవిష్కారం, జాతీయ విద్యావిధానం లాంటి ఇతర కథనాలు కూడా ఉన్నాయి.

భారత ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించిన తాజా సమాచారం పాఠకులకు ఎప్పటికప్పుడు అందించాలన్న మా కృషి కొనసాగుతుంది. ■

(కె.ఎస్. ధత్వాలియా)



# ఇంటర్నెట్ 25వ జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న భారత్


ఆగస్టు 15న దేశం స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటుంది. కానీ, అదే రోజు అనేక మైలురాళ్ళకూ ప్రాధాన్యముంది. అందులో పాతికేళ్లనాడు ప్రారంభమైన ఇంటర్నెట్ కూడా ఒకటి.

నేడు మనం ఇంటర్నెట్ లేని జీవితాన్ని ఊహించుకోలేం. ''ఈ సంవత్సరం ఆగస్టు 15న మన దేశానికి ఇంటర్ నెట్ వచ్చి 25 ఏళ్ళు గడిచాయి. ప్రపంచంలోనే అతి తక్కువ ధరలకు 687.6 మిలియన్ వాడకందార్లకు భారత్ ఇంటర్ నెట్ సెవలు అందిస్తోంది. డిజిటల్ ఇండియా, సి.ఎస్.సి, భారత్ నెట్, ఇంటర్ నెట్ వల్ల కలిగే ప్రయోజనాలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తెచ్చాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ అన్నారు. భారత్ కు ఇంటర్నెట్ తీసుకువచ్చిన ఘనత విదేశ్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (విఎస్ఎన్ఎల్)కే దక్కుతుంది. మొదట్లో ఇంటర్నెట్ సేవల ఖరీదు ఎక్కువ. కానీ గత ఐదేళ్ళలో ధరలు బాగా తగ్గాయి. దాదాపు 96 శాతం మంది వాడకందారులు పెరగటం వల్లనే ఇది సాధ్యమైంది''.

2010లో సుమారు 10 కోట్ల మంది ఇంటర్నెట్ వాడకందారులు ఉండేవారు. ఈ రోజు అది 50 కోట్లకు చేరింది. అంటే, ఐదు రెట్లు పెరిగింది. భారత లో ఇంటర్నెట్ వాడకం మీద టెలికామ్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) నివేదిక ప్రకారం 2014 లో సగటు ఇంటర్నెట్ వాడకం 82.8 జిబి ఉండగా 2018 నాటికి అది 4640.4 కోట్ల జిబి కి చేరింది. కానీ అది అక్కడ ఆగలేదు. 2019 చివరికల్లా 5491.7 జిబి కి చేరింది. ■

## 5 ఏళ్లలో 5 రెట్లు పెరిగిన డేటా వినియోగం

(in million GB)




## గత ఐదేళ్లలో 96 శాతం చౌకగా మారిన డేటా

| సంవత్సరం | డేటా రేటు (జిబి కి) | చందాదారు వ్యయం ( జిబి) |
|---|---|---|
| 2014-15 | 269 | 3.18 |
| 2015-16 | 226 | 4.77 |
| 2016-17 | 75 | 14.16 |
| 2017-18 | 19 | 49.59 |
| 2018-19 | 11 | 92.29 |

*(మూడింట రెండొంతుల చందాదారులు 29 ఏళ్ళ లోపు వారే)*

*మూలం: ట్రాయ్*

## గ్రామాల్లో ఎక్కువ వాడకందారులు

స్మార్ట్ ఫోన్ల వాడకం పెరుగుతూ, ఇంటర్నెట్ రేట్లు తగ్గుతూ ఉండటంతో డేటా వాడకంలో గ్రామీణ భారతం ఎప్పుడో పట్టణాలను దాటిపోయింది. నగరాల కంటే గ్రామాల్లోనే వాడకం 10 శాతం ఎక్కువగా ఉంది. నగరాల్లో దాదాపు 21 కోట్ల మంది ఇంటర్నెట్ వాడుతూ ఉండగా గ్రామాల్లో ఈ సంఖ్య 23 కోట్లకు చేరింది. భారత్ లో ప్రస్తుతం 50.40 కోట్లమంది ఇంటర్నెట్ వాడకందారులు ఉండగా ప్రపంచవ్యాప్తంగా ఈ సంఖ్య 380 కోట్లకు చేరింది.




# అండమాన్, నికోబార్ కు జలాంతర కేబుల్ అనుసంధానం

భారత ప్రధాన భూభాగంతో అండమాన్, నికోబార్ దీవులను అనుసంధానం చేసే జలాంతర ఆప్టికల్ ఫైబర్ కేబుల్ (ఒ.ఎఫ్.సి) ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆగస్టు 10న ప్రారంభించారు. దీంతో దీవులలో ఎక్కువ భాగం అనుసంధానమవుతాయి. చెన్నై నుంచి పోర్ట్ బ్లెయిర్ కు, పోర్ట్ బ్లెయిర్ నుంచి లిటిల్ అండమాన్ కు, పోర్ట్ బ్లెయిర్ నుంచి స్వరాజ్ ఐలండ్ కు సర్వీసులు అందుబాటులోకి వస్తాయి.

రూ. 1,224 కోట్ల అంచనాతో చేపట్టిన ఈ పథకానికి 2018 డిసెంబర్ 30న పోర్ట్ బ్లెయిర్ లో ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ జలాంతర కేబుల్ వలన అండమాన్, నికోబార్ దీవులకు ఇంటర్ నెట్ తో అనుసంధానం తక్కువ ధరకు లభించడంతోపాటు, డిజిటల్ ఇండియా ప్రయోజనాలన్నీ కలుగుతాయి. మరీ ముఖ్యంగా ఆన్ లైన్ చదువు, టెలీమెడిసిన్, బాంకింగ్ వ్యవస్థ, ఆన్ లైన్ వ్యాపారం, పర్యాటక రంగాల్లో లబ్ధి చేకూరుతుంది.

సముద్రంలో వ్యాపారం సులభతరం కావటానికి, సముద్ర రవాణాను సరళీకరించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రధానమంత్రి అన్నారు. వేగంగా అంతర్గత హార్బర్ వేగంగా నిర్మాణంతోపాటు, 10 వేల కోట్ల అంచనాతో గ్రేట్ నికోబార్ లో ట్రాన్స్ షిప్ మెంట్ పోర్ట్ ప్రతిపాదనను కూడా ఆయన ప్రస్తావించారు. ■



# 17 కోట్ల పనిదినాల ఉపాధి సృష్టి

కోవిడ్ సంక్షోభం కారణంగా గ్రామాలకు తిరిగి వచ్చే వలస కార్మికుల కోసం, ఉపాధి కోల్పోయిన గ్రామీణ ప్రాంత ప్రజల జీవనోపాధి కోసం గరీబ్ కల్యాణ్ రోజ్ గార్ అభియాన్ ప్రారంభించారు. దీనివలన ఆరు రాష్ట్రాలలోని 116 జిల్లాల్లో గ్రామీణ ప్రజలకు ఈ విధంగా ఉపాధి కలుగుతోంది. 2020 జూన్ 20న ప్రారంభించిన ఈ పథకంతో ఆరో వారానికల్లా దాదాపు 17 కోట్ల పనిదినాలు కల్పించి రూ. 13,240 కోట్లు వెచ్చించ గలిగారు.

ఈ పథకం కింద 62,532 నీటి సంరక్షణ కేంద్రాలు, 1.74 లక్షల గ్రామీణ గృహాలు, 2,222 పారిశుధ్య సముదాయాలు సహా అనేక నిర్మాణాలు చేపట్టారు.■

## యాప్ రూపకల్పన సవాలు ఫలితాల ప్రకటన

ఆత్మ నిర్భర్ భారత్ యాప్ కనిపెట్టే సవాలు ఫలితాలను 2020 ఆగస్టు 7న ప్రకటించారు. ప్రధాన మంత్రి ఈ పోటీని 2020 జులై 4న ప్రారంభించారు. దీనికి సమాధానంగా టెక్ ఆంట్రప్రెన్యూర్లు, స్టార్ట్ అప్ ల నుంచి 6940 ఎంట్రీలు రాగా అందులో 24 యాప్స్ ను ఎంపిక చేశారు. మరో 20 యాప్ లు భవిష్యత్తులో ఉపయోగపడేలా ఉన్నాయని గుర్తించారు, వాటికి ప్రత్యేక ప్రశంస లభించింది. ■

## పోస్టాఫీసు పొదుపు పథకం గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపు

పోస్టల్ కార్యకలాపాలను బలోపేతం చేసి గ్రామీణ ప్రాంతాల్లో చిన్న మొత్తాల పొదుపును అందుబాటులోకి తేవాడానికి ఈ పథకాన్ని బ్రాంచ్ పోస్టాఫీసులకు విస్తరించారు. ఈ కొత్త ఆదేశం వలన బ్రాంచ్ పోస్టాఫీసులలో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, నెలవారీ ఆదాయ పథకం, జాతీయ పొదుపు పత్రాలు, కిసాన్ వికాస్ పత్రాలు, సీనియర్ సిటిజెన్ పొదుపు పథకాలు వంటివి అందుబాటులోకి వచ్చాయి. ■

## రోగనిరోధక శక్తికి 'ఆయుష్' ప్రచారం ప్రారంభం

ఆయుష్ మంత్రిత్వశాఖ 'రోగనిరోధకశక్తికి ఆయుష్' అనే మూడు నెలల ప్రచారోద్యమాన్ని 2020 ఆగస్టు 14న ప్రారంభించింది. రోగనిరోధకశక్తిని పెంచటానికి, వ్యాధుల నివారణకు ఆయుష్ ఆధారిత



పరిష్కారాల గురించి విలువైన సమాచారం ప్రజలకు అందించటం ఈ ప్రచార ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమంలో పాల్గొనే నిపుణులు దైనందిన జీవితంలో ఎలాంటి చిన్న చిన్న చిట్కాలు రోగనిరోధానికి ఎంత బాగా పని చేస్తాయో వివరించారు. ■

## 7 లక్షల కోట్ల ఎగుమతులు సాధించే పిఎల్ఐ పథకం



ఉత్పత్తితో అనుసంధానమైన ప్రోత్సాహకాల పథకం అద్భుత విజయం సాధించిందనటానికి నిదర్శనంగా విదేశీ, స్వదేశీ మొబైల్ ఫోన్ తయారీదారుల నుంచి, ఎలక్ట్రానిక్ విడిభాగాల తయారీదారుల నుంచి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ 2020 ఆగస్టు 1న చెప్పారు. ఈ పథకం ఎగుమతులను బాగా ప్రోత్సహిస్తుందన్నారు. వచ్చే ఐదేళ్లలో జరిగే మొత్తం రూ. 11,50,000 కోట్ల ఉత్పత్తిలో రూ. 7,00,000 కోట్ల ఎగుమతులతో 60% వాటా ఉంటుందన్నారు. ఈ పథకం వలన ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో రూ. 11,000 కోట్ల మేరకు అదనపు పెట్టుబడులు వస్తాయన్నారు. ■

## 354 సరిహద్దు గ్రామాలకు మొబైల్ అనుసంధానం

సుదూర ప్రాంతాల్లోని క్లిష్టమైన, వ్యూహాత్మక సరిహద్దు గ్రామాలకు మొబైల్ సేవలతో అనుసంధానించడానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. ఇలాంటి 354 మారుమూల గ్రామాల్లో మొబైల్ సేవలు అందుబాటులోకి తెస్తున్నట్టు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి, కమ్యూనికేషన్లు, న్యాయ శాఖామంత్రి రవిశంకర్ ప్రసాద్ 2020 ఆగస్టు 10న ప్రకటించారు. అందులో144 గ్రామాలు కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూ-కాశ్మీర్, లద్దాఖ్ లో ఉండగా, మిగిలినవి బీహార్, రాజస్థాన్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్ లోని ప్రాంతాలలో ఉన్నాయి. ■

## కెవిఐసి ప్రాజెక్ట్ - అగరబత్తీల తయారీ

అగర్ బత్తీ తయారీలో భారత్ ను స్వయం సమృద్ధం (ఆత్మ నిర్భర్ భారత్) చేసే క్రమంలో ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ (కెవిఐసి) ప్రతిపాదించిన విశిష్టమైన ఉపాధి కల్పన కార్యక్రమానికి కేంద్ర ఎంఎస్ఎంఇ శాఖా మంత్రి నితిన్ గడ్కరీ ఆమోదం తెలియ జేశారు. ఖాదీ అగర్ బత్తీ 'ఆత్మ నిర్భర్ మిషన్' పేరుతో ఈ కార్యక్రమం దేశంలోని వివిధ ప్రాంతాల వలస కార్మికులకు ఉపాధి కల్పించటానికి, అగర్ బత్తీల స్వదేశీ ఉత్పత్తిని సుస్థిరం చేయటానికి ఉపయోగపడుతుంది.

ఈ పథకం కింద కెవిఐసి అగర్ బత్తీ తయారీలో విజయవంతమైన ప్రైవేట్ అగర్ బత్తీ తయారీదారుల ద్వారా వృత్తి కళాకారులకు ఆటోమేటిక్ అగర్ బత్తీ తయారీ యంత్రాలు, పౌడర్ మిక్సింగ్ యంత్రాలను అందజేస్తుంది. వాళ్ళు వ్యాపార భాగస్వామ్య ఒప్పందాలపై సంతకాలు చేయాల్సి ఉంటుంది. యంత్రాల ఖరీదులో కెవిఐసి 25% సబ్సిడీగా ఇచ్చి మిగతా మొత్తాన్ని సులభ వాయిదాలలో తీసుకుంటుంది. ■

# మహాత్మా గాంధి సేతు: ఒక ఇంజనీరింగ్ అద్భుతం

**బీహార్ లోని ఒక ప్రసిద్ధమైన వంతెనకు 38 ఏళ్ళ తరువాత చేపట్టిన మరమ్మత్తు పనులతో ఆ రాష్ట్ర ప్రజలలో కొత్త జీవం నింపింది.**



పాట్నా నగరంలో బీహార్ ఉత్తర, దక్షిణ ప్రాంతాలను కలిపే 5575 మీటర్ల మహాత్మా గాంధీ వంతెన ఇప్పుడు భారతదేశపు అత్యంత ఆధునిక పరిజ్ఞానపు చిహ్నంగా మారింది. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ 2020 జులై 31న దీన్ని ప్రారంభించారు. రూ. 1742 కోట్లతో చేపట్టిన ఈ వంతెన ఆ రాష్ట్ర సామాజిక ఆర్థిక పురోగతికి ప్రేరణగా మారుతుంది.

ఈ వంతెన నిర్మాణం ఎగువ మార్గంలో పని 2017 జూన్ లో ప్రారంభమయి, కేవలం రెండున్నరేళ్లలో పూర్తి కాగా, దిగువ మార్గం పూర్తి కావటానికి 2021 లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. దేశంలో మొదటి సారిగా కాంక్రీట్ స్థానంలో ఈ వంతెన కోసం ఉక్కు వాడుతున్నారు. దాని నిర్మాణపు రూపురేఖల్ని కూడా మార్చేస్తున్నారు.

బీహార్ జీవనరేఖగా పిలుచుకునే మహాత్మాగాంధీ సేతును 1982లో ఆవిష్కరించారు. కానీ అది దురవస్థలో ఉండటంతో కేంద్ర ప్రభుత్వం పనులు చేపట్టింది.

ఈ వంతెనకు 6600 మెట్రిక్ టన్నుల ఉక్కుతో మరమ్మత్తులు చేపట్టడంతో సుదృఢమైన ఉక్కు నిర్మాణం తయారయింది. గనుక ఇదొక పెను ఉక్కు నిర్మాణంగా తయారయింది. రాష్ట్ర ఉత్తరాది ప్రాంతమైన హాజీపూర్, చాప్రా, ముజఫర్ పూర్, సమస్తిపూర్, మధుబని, సీతామఢి, సివాన్ జిల్లాలతోబాటు దక్షిణాది జిల్లాలైన పాట్నా, ఆరా, ఆర్వాల్, జెహానాబాద్, నలందా, గయ, ఔరంగాబాద్ ప్రజలకు ఉపయోగపడుతుంది. తూర్పు ఉత్తరప్రదేశ్, ఝార్ఖండ్ లోని కొన్ని జిల్లాలకు సైతం ఉపయోగపడుతుంది.


ఈ వంతెనను ప్రారంభిస్తూ కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల

## రోడ్డు, జలమార్గాల నిర్మాణం

- జాతీయ రహదారుల పొడవు 2014లో 91287 కిమీ ఉండగా 2020లో 1,32,500 కిమీ కి పెరిగింది.
- 2014-20 మధ్య నిర్మాణం మీద రూ. 7,36,000 కోట్ల వ్యయం
- 2014కు ముందు సగటున రోజుకు 3 కిమీ రోడ్లు నిర్మించగా ఇప్పుడు 30 కిమీ వంతున నిర్మిస్తున్నారు.
- భూసేకరణ తరువాత బీహార్ రైతులకు రూ. 3800 కోట్లు ఇచ్చారు
- బీహార్ లో గంగా నది మీద రూ. 3000 కోట్లతో ఐదు వంతెనలు నిర్మిస్తున్నట్టు ప్రకటన, రూ. 30 వేల కోట్లతో పురోగతిలో ఉన్న హైవేలు
- నాలుగు జలమార్గాలను కలిపే ప్రాజెక్టులు త్వరలో ప్రారంభం
- ప్రయాగ్ రాజ్, హల్దియా (పశ్చిమ బెంగాల్) మధ్య గంగానది లోతు కనీసం మూడు మీటర్లు ఉండేట్టు

శాఖామంత్రి నితిన్ గడ్కరీ, ''ఇదొక సివిల్ ఇంజనీరింగ్ అద్భుతం. సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇదొక ఉదాహరణ''అన్నారు. ఇదే కాకుండా కేంద్ర ప్రభుత్వం బీహార్ లో రూ. 30,000 కోట్ల విలువ చేసే హైవే పనులు చేపట్టింది.

**నితిన్ గడ్కరీ ప్రసంగంలో ముఖ్యాంశాలు:**



• గంగా నది మీద పాత వంతెన పునరుద్ధరణ పనులు రెండు బాటల్లో పూర్తికాగా మరో రెండుబాటలు 2021 డిసెంబర్ నాటికి పూర్తవుతాయి

• ఈ 5.5 కి.మీ పొడవున్న వంతెన పని పూర్తి కావటానికి రూ. 1742 కోట్లు ఖర్చవుతుంది.

• ఈ మార్గం గుండా రోజూ 76,000 వాహనాలు ప్రయాణిస్తాయి. అన్ని బాటలూ పూర్తయితే ట్రాఫిక్ రద్దీ ఉండదు.

• ఈ వంతెనను ఐఐటి రూర్కీ డిజైన్ చేసింది.

• పాట్నాకు రూ. 2,926 కోట్లతో మరో నాలుగు బాటల వంతెన వస్తుంది. ఆగస్టులో టెండర్లు తెరచారు. అక్టోబర్ లో పనులు మొదలవుతాయి. 2024 మార్చిలో పూర్తి చేయటం లక్ష్యం.

• దేశంలో మొదటిసారిగా వంతెన కింద ఒక నౌక ప్రయాణించే వీలు కల్పిస్తున్నాం. ■

**మహాత్మా గాంధీ సేతు ప్రారంభోత్సవం కోసం క్యుఆర్ కోడ్ స్కాన్ చేయండి**

**చూడటం**

**• ప్రయాగ్ రాజ్, వారణాసి మధ్య ఇసుక పూడిక త్రవ్వకం పూర్తి. తరువాత దశలో ఢిల్లీ-ప్రయాగ్ రాజ్ మధ్య యమునా నది మీద ఒక మీటర్ డ్రాఫ్ట్ నిర్మాణం**

**• ఈ దశ కోసం రూ. 12,000 కోట్ల అంచనాతో డిపిఆర్ సిద్ధం చేసి ప్రపంచ బ్యాంకుకు పంపారు.**

# వరద పరిస్థితిపై ప్రధాని సమీక్ష

వరద పరిస్థితిని తెలుసుకునేందుకు, ఆ పరిస్థితిని ఎదుర్కునే సంసిద్ధతను సమీక్షించటానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2020 ఆగస్టు 10న అస్సాం, బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ ముఖ్యమంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కొన్ని రాష్ట్రాల్లో వరద బీభత్సం దారుణంగా ఉంది.

వరదలను ముందుగా అంచనావేసి హెచ్చరించటానికి




వీలుగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వాడుకోవటం కోసం కేంద్ర, రాష్ట్ర సంస్థల మధ్య మెరుగైన సమన్వయం మీద దృష్టిపెట్టాల్సిన అవసరముంది. ''వాతావరణ విభాగం, కేంద్ర జల సంఘం లాంటి మన ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ఎప్పటికప్పుడు మరింత మెరుగ్గా మనకు పనికొచ్చే సమాచారం అందించే ప్రయత్నం చేస్తున్నాయి. కేవలం వర్షపాతం, నదుల నీటిమట్టమే కాదు, ఏయే ప్రాంతాలు జలమయమవుతాయో కూడా కచ్చితంగా అంచనావేసి చెబుతున్నారు.'' అని ప్రధాని వ్యాఖ్యానించారు.

నిర్దిష్ట ప్రదేశాల స్థితి ముందస్తుగా చెప్పేందుకు కృత్రిమ మేధ లాంటి సాంకేతిక పరిజ్ఞానపు వాడకం మీద ప్రయోగాలు జరుగుతున్నాయి. రాష్ట్రాలు తగిన సమాచారం అందించటంతోబాటు ఈ సంస్థలు ఇచ్చిన సమాచారాన్ని సకాలంలో స్థానిక ప్రజలకు అందజేయాల్సిన బాధ్యత ఉంది. ■



# కుమ్మరులకు శక్తి

కుమ్మరుల ఆర్థిక సాధికారత దిశగా ప్రభుత్వం వారికి 17,000 విద్యుత్ సారెలు పంపిణీ చేస్తోంది.

మట్టి కుండలు, టెర్రకోట వస్తువుల వాడకం భారత సంస్కృతిలో అంతర్భాగంగా ఉంటూ ఉన్నాయి. పండుగలు, వివాహాల సమయంలో వీటిని విరివిగా వాడుతుండటం చూస్తుంటాం.

కుమ్మరుల ఆదాయం పెంచటానికి ఖాదీ, గ్రామీణ పరిశ్రమల సంస్థ (కెవిఐసి) ద్వారా ప్రభుత్వం 17,000 విద్యుత్ సారె (కుమ్మరి చక్రం) లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని వేగవంతం చేసింది. 75000 మందికి లబ్ధి చేకూర్చే ఈ కార్యక్రమం ప్రధాన మంత్రి స్వయం సమృద్ధ భారత్ ప్రచారాన్ని మరింత శక్తిమంతం చేస్తుంది.



## సంప్రదాయ వృత్తి కళాకారుల సాధికారత

- విద్యుత్ సారెలతో 2 కోట్ల మట్టి ముంతలు తయారు చేస్తుండగా అవి 400 రైల్వే స్టేషన్లలో అమ్ముతున్నారు
- కుమ్మరుల సాధికారత పథకం కింద వారి నెలసరి ఆదాయం రూ. 3000 నుంచి రూ. 12000 కు పెరిగింది.
- సంప్రదాయ పద్ధతిలో 800 కిలోల మట్టిని బంక మట్టిగా మార్చటానికి 5 రోజులు పడితే, విద్యుత్ సారెతో కేవలం 5 గంటలే పడుతుంది.
- కుమ్మరుల ఉత్పత్తులు అమ్మటానికి రైల్వేలు అతిపెద్ద వేదిక
- ఈ పథకాన్ని రాజస్థాన్, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, జమ్మూ-కాశ్మీర్, లద్దాఖ్, హర్యానా, గుజరాత్, తమిళనాడు, ఒడిశా, తెలంగాణ లలో అమలు చేస్తున్నారు

కేంద్ర హోం మంత్రి అమిత్ షా గుజరాత్ రాష్ట్రంలో తన నియోజకవర్గమైన గాంధీనగర్ లో మట్టిపాత్రల తయారీలో శిక్షణ పొందిన 100 మంది కుమ్మరులకు 2020 జులై 24న విద్యుత్ సారెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ''ఈ కులవృత్తిలో ఉన్న మన సోదరసోదరీమణులు భారత కళా నైపుణ్యానికి వాహకులు. ఇప్పుడు టెక్నాలజీ ద్వారా వాళ్ళ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నాం. ఇది వాళ్ళ జీవితాన్ని సౌకర్యవంతం చేస్తుంది.'' అన్నారు.


''కుమ్మరుల సాధికారతా పథకం కింద సంప్రదాయ మృణ్మయ పాత్రల తయారీ కళను పునరుద్ధరించటానికి పేద కుమ్మరులకోసం కెవిఐసి అద్భుతంగా కృషిచేస్తోంది'' అని షా అభినందించారు.

దేశంలోని సాంప్రదాయ హస్తకళలను సుసంపన్నం చేస్తూ, కళాకారులు తమ వ్యక్తిగత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ప్రధాన మంత్రి కల అని ఆయన అన్నారు.

దేశంలో దాదాపు 4 కోట్ల మంది కుమ్మరులు ఉన్నారని కెవిఐసి చైర్మన్ వి.కె. సక్సేనా గుర్తు చేశారు. విద్యుత్ సారె వలన ఒక్కో కుమ్మరి నెలసరి ఆదాయం రూ. 3000 నుంచి సుమారు రూ. 12000 కు పెరిగిందన్నారు. ■

# మురికి లేని భారత్

స్వచ్ఛతను ఒక ప్రజా ఉద్యమంగా మార్చిన ప్రజలకు ప్రధాని అభినందన; రాజ్ ఘాట్ లో రాష్ట్రీయ స్వచ్ఛతా కేంద్రం ప్రారంభం




న్యూ ఢిల్లీలో రాజ్ ఘాట్ వద్ద 2020 ఆగస్టు 8న రాష్ట్రీయ స్వచ్ఛతా కేంద్రాన్ని ఆవిష్కరిస్తూ, మురికిని భారతదేశం వదిలి వెళ్ళాలని (గందగీ, భారత్ ఛోడో) ప్రధాన మంత్రి పిలుపునివ్వటం దేశానికొక అద్భుత క్షణం. గాంధీ స్మృతి, దర్శన్ సమితి లో 'స్వచ్ఛ భారత్ మిషన్' మీద సంభాషణా పూర్వక అనుభూతికి ఈ కేంద్రం ఒక నిలయం. ఈ సందర్భానికి ఒక ప్రత్యేకత సమకూరటానికి కారణం అదే రోజు 1942లో మహాత్మాగాంధీ బ్రిటిష్ వలసపాలనకు వ్యతిరేకంగా 'క్విట్ ఇండియా' ఉద్యమాన్ని ప్రారంభించారు.

**పేదరికం- క్విట్ ఇండియా!**

**బహిరంగ మలవిసర్జన- క్విట్ ఇండియా!**

**నీళ్లకోసం నడక - క్విట్ ఇండియా!**

**ఒకసారే వాడే ప్లాస్టిక్-క్విట్ ఇండియా!**

**వివక్ష ధోరణి-క్విట్ ఇండియా!**

**అవినీతి-క్విట్ ఇండియా!**

**బీభత్సం, హింస;క్విట్ ఇండియా!**

**ఇప్పుడు...**

## గందగీ భారత్ ఛోడో

రాష్ట్రీయ స్వచ్ఛతా కేంద్రాన్ని ప్రధాని మొదటి సారిగా 2017 ఏప్రిల్ 10న గాంధీజీ చంపారణ్ సత్యాగ్రహ శతాబ్ది వేడుకల సందర్భంగా ప్రకటించారు.

## రాష్ట్రీయ స్వచ్ఛతా కేంద్రంలో పర్యటన

రాష్ట్రీయ స్వచ్ఛతా కేంద్రంలో డిజిటల్, బహిరంగ నిర్మాణాలు సమతులంగా ఉన్నాయి. దేశంలో 2014 లో 50 కోట్ల మంది మలవిసర్జనకు బహిర్భూమికి వెళ్ళే పరిస్థితి నుంచి 2019 నాటికి పూర్తిగా మారిపోయిన క్రమాన్ని ఇందులో ప్రదర్శించి చూపారు.

## పాఠశాల విద్యార్థులతో సంభాషణ

మొత్తం రాష్ట్రీయ స్వచ్ఛతా కేంద్రంలో కలియతిరిగిన అనంతరం ప్రధాని కొద్దిసేపు అక్కడి సావనీర్ కేంద్రాన్ని సందర్శించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తూ ఢిల్లీ నుంచి వచ్చిన 36 మంది విద్యార్థులతో యాంఫీథియేటర్ లో భౌతిక దూరం పాటిస్తూ ఆయన సంభాషించారు.

## జాతినుద్దేశించి ప్రసంగం

స్వచ్ఛ భారత్ మిషన్ సాగిన తీరును గుర్తు చేసుకుంటూ ప్రధాన మంత్రి రాష్ట్రీయ స్వచ్ఛతా కేంద్రాన్ని మహాత్మాగాంధీకి శాశ్వత నివాళిగా అంకితం చేశారు. స్వచ్ఛతను ఒక ప్రజా ఉద్యమంగా మార్చిన భారత ప్రజలను అభినందిస్తూ భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తి కొనసాగించాలని కోరారు. ■

స్వచ్ఛ భారత్ మిషన్ కోసం

క్యు ఆర్ కోడ్ స్కాన్ చేయండి

https://www.youtube.com/watch?time_continue=524&v=a4prZ00teqk&feature=emb_logo


# పారదర్శక పన్నుల విధానం నిజాయితీపరులకు గౌరవం

**పన్ను చెల్లింపు విధానాలలో భారీ సంస్కరణలను ప్రభుత్వం ప్రారంభించింది. 'నిజాయితీ'గా పన్నులు చెల్లించేవారికి సముచితమైన వేదికను అందిస్తూ ఈ చర్య తీసుకున్నారు.**

పన్నుల విధింపు విధానంలో (విధాన స్థాయిలో) భారీ సంస్కరణలను ప్రభుత్వం చేపట్టింది. మౌలిక సదుపాయాల స్థాయిలో సంస్కరణలకు అనుగుణంగా ప్రత్యేకించి, ఆదాయపన్ను వివరాలు సమర్పించే ప్రక్రియకు సంబంధించి ఈ సంస్కరణలను ప్రవేశపెట్టారు. 'నిజాయితీగా పన్ను చెల్లించే వారిని గౌరవిస్తూ, ఒక ప్రత్యేక వేదికను' ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2020వ సంవత్సరం ఆగస్టు 13న ప్రారంభించారు. పన్ను చెల్లింపుదారులకు ఆదాయపన్ను శాఖకు మధ్య ఎలాంటి మానవ మధ్యవర్తిత్వం లేకుండా ఫేస్ లెస్ మదింపు విధానం, పన్ను చెల్లింపు దారుల చార్టర్ వంటివి ఈ వేదికలో ఉన్నాయి.

ఈ సందర్భంగా ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఫేస్ లెస్ అసెస్మెంట్, పన్నుచెల్లింపుదారుల చార్టర్ వెంటనే అమలులోకి వచ్చినట్టుగా ప్రకటించారు. ఫేస్ లెస్ అప్పీలు విధానం దేశంలో పౌరులందరికీ అందుబాటులోకి 2020 సెప్టెంబర్ 25న పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి నుంచి దేశవ్యాప్తంగా పౌరులకు అందుబాటులోకి వస్తుందన్నారు. చెల్లింపుదారుల ఆత్మవిశ్వాసాన్ని ఇనుమడింపజేయడమే లక్ష్యంగా, వారు ధైర్యంగా నిలబడేలా కొత్త పన్నుల విధానాన్ని రూపొందించినట్టు ప్రధాని చెప్పారు.

పన్ను విధానం సాఫీగా, ఆందోళనా రహితంగా, వ్యక్తుల ప్రమేయంలేనిదిగారూపొందించడమేప్రస్తుతసంస్కరణలలక్ష్యమని ప్రధాని చెప్పారు. పన్ను చెల్లింపుదారు సమస్య పరిష్కరించేదిగా,



## పన్ను చెల్లింపుదారు సేవల పత్రం
### ఆదాయపన్ను విభాగం

**దిగువ సేవలకు కట్టుబడి ఉంది**


1. పారదర్శక, మర్యాదపూర్వక, సహేతుక రీతిలో వ్యవహరించడం
2. పన్ను చెల్లింపుదారును నిజాయితీ పరులుగా గుర్తించడం
3. సమీక్ష, పునరభ్యర్థనల కోసం యంత్రాంగం లభ్యత
4. సంపూర్ణ, కచ్చితమైన సమాచార ప్రదానం
5. సకాలంలో నిర్ణయాల వెల్లడి
6. కచ్చితమైన మొత్తంలో పన్ను వసూలు
7. పన్ను చెల్లింపుదారు గోప్యతకు గౌరవం
8. ఆంతరంగిక గోప్యత నిర్వహణ
9. అధికారులపై జవాబుదారీ బాధ్యత
10. ప్రతినిధులను పంపేందుకు అవకాశం
11. ఫిర్యాదు దాఖలుకు తగిన యంత్రాంగం లభ్యత
12. పారదర్శక, న్యాయమైన వ్యవస్థ లభ్యత
13. సేవా ప్రమాణాల ప్రచురణ, నిర్ణీత వ్యవధి మేరకు నివేదన
14. విధాన అనుసరణ వ్యయం తగ్గింపు

**పన్ను చెల్లింపుదారులు ఇలా వ్యవహరించాలని ఆశిస్తోంది**

1. విధాన అనుసరణ-నిజాయితీ
2. సమాచార సంగ్రహణం
3. కచ్చితమైన రికార్డుల నిర్వహణ
4. తమ తరఫున ప్రతినిధి చేయాల్సిందేమిటో తెలుసుకోవడం
5. సకాల ప్రతిస్పందన
6. సకాలంలో పన్ను చెల్లింపు

మరిన్ని ఇబ్బందులకు గురి చేయకుండా పన్ను చెల్లింపునకు కట్టుబడి సాఫీ విధానం ఉపకరిస్తుందన్నారు. వ్యక్తుల ప్రమేయం లేని పన్ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, పన్ను వివరాల పరిశీలన, నోటీసు జారీ, సర్వే మదింపు వంటి అన్ని అంశాల్లో, చెల్లింపుదారుకు, ఆదాయం పన్ను అధికారికి మధ్య నేరుగా ఎలాంటి సంబంధాలు ఉండబోవన్నారు.

పన్ను వివరాలను పరిశీలించిన కేసులు గత నాలుగేళ్లలో కనీసం నాలుగు రెట్లు తగ్గాయని ప్రధాని అన్నారు. 2012-




## ప్రయోజనాలు

### ఫేస్ లెస్ పన్ను మదింపు

- స్థానిక పన్ను అధికారి తన ప్రాంతం పరిధిలోని కేసును మదింపు చేసే అవకాశం ఉండదు.
- కేంద్రీకరించిన డిజిటల్ ప్రక్రియ ద్వారా కేసు కేటాయింపు జరుగుతుంది. అంటే, ఈ ప్రక్రియలో ఏ అధికారికైనా కేసును కేటాయించే అవకాశం ఉంటుంది.
- పన్ను మదింపును మూడు బృందాలు చేపడతాయి. మొదటి బృందం మదింపును ప్రారంభిస్తుంది. రెండవ బృందం దాన్ని సమీక్షిస్తుంది. చివరి బృందం ప్రక్రియను పూర్తి చేస్తుంది.

### ఫేస్ లెస్ అప్పీలు

- ఏ నోటీసుపై అయినా కోర్టులో అప్పీలు చేసుకునే హక్కు పన్ను చెల్లింపుదారుకు ఉంటుంది. అయితే, చెల్లింపుదారుకు, అధికారికి నేరుగా ఒకరి ముఖం మరొకరికి తెలిసే అవకాశం ఉండదు.
- ఏవైనా సమస్యలు, వివాదం ఉంటే సదరు అధికారిపై పన్ను చెల్లింపుదారు ఫిర్యాదు చేయవచ్చు. కస్టమర్ కేర్ నంబర్ ద్వారా లేదా info.mfin@govt.mt అనే ఈ మెయిల్ ఐడి, లేదా http://www.finance.govt.mt అనే పోర్టల్ ద్వారా పై అధికారికి ఫిర్యాదు చేయవచ్చు.
- ఫిర్యాదు చేసే వారికి, పరిష్కారానికి వచ్చే అధికారికి ఒకరికొకరు తెలిసే అవకాశం ఉండదు. నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు కూడా పరిష్కారమవుతుంది.

13లో 0.94 శాతం ఉన్న ఈ కేసులు 2018-19లో 0.26 శాతానికి తగ్గాయని దీన్ని బట్టి చూస్తే, పన్ను చెల్లింపు వివరాలు దాఖలు చేసేవారిపై ప్రభుత్వ విశ్వాసానికి ఇదే నిదర్శనమన్నారు. పన్ను యంత్రాంగం రూపకల్పనతో కొత్త పరిపాలనా నమూనాను దేశం గత ఆరేళ్లలో చూసిందని, ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ఆదాయపన్ను వివరాలను దాఖలు చేసే చెల్లింపుదారుల సంఖ్య గత ఆరు, ఏడేళ్లలో 2.5 కోట్లు పెరిగిందని ప్రధాన మంత్రి తెలిపారు.

"బ్యాంకింగ్ కార్యకలాపాల లేనిచోట, బ్యాంకింగ్ ను ప్రవేశపెట్టడం, భద్రత లేనిచోట భద్రతను కల్పించడం, నిధులు లేనిచోటుకు నిధులందించడం" వంటి అంశాలపై ప్రభుత్వం గత ఆరేళ్లలో దృష్టిని కేంద్రీకరించిందన్నారు. "నిజాయితీ పరులను గౌరవించడం" వారికి సముచిత వేదిక కల్పించడం ఈ చర్యల్లో భాగమేనన్నారు.

జాతి నిర్మాణంలో పన్ను చెల్లింపుదారుల పాత్ర అభినందనీయమని, వారి జీవితాలను సౌకర్యవంతం చేయడం ప్రభుత్వ బాధ్యతని ప్రధాన మంత్రి అన్నారు. "నిజాయితీ పరుడైన పన్ను చెల్లింపుదారు జీవితం సౌకర్యవంతమైనపుడు అతను ముందడుగు వేస్తాడు. దేశం కూడా ముందుకు పురోగమిస్తుంది" అని ప్రధాని అన్నారు.

ఎప్పుడో స్వాతంత్ర్యానికి పూర్వం సృష్టించిన ఇదివరకటి పన్ను వ్యవస్థకు ప్రాథమికమైన సంస్కరణలు చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. స్వాతంత్ర్యం తర్వాత చేసిన మార్పులు కూడా పన్ను వ్యవస్థ ప్రాథమిక స్వభావాన్ని సవరించలేకపోయాయన్నారు. తాజాగా తీసుకువచ్చిన చట్టాలతో పన్ను వ్యవస్థపై న్యాయపరమైన భారం తగ్గుతుందని చెప్పారు. హైకోర్టులో దాఖలు చేసే కేసులకు కోటి రూపాయలను, సుప్రీంకోర్టులో దాఖలుకు పరిమితిని రెండు కోట్ల వరకూ పరిమితి విధించారు. కోర్టులతో నిమిత్తం లేకుండా కేసులను పరిష్కరించుకువేందుకు ''వివాద్ సే విశ్వాస్'' వంటి పథకాలు దోహదపడతాయని ప్రధాని తెలిపారు.

పన్ను శ్లాబుల హేతుబద్ధీకరణను ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, ఐదు లక్షల రూపాయల ఆదాయం వరకూ ఎలాంటి పన్ను లేదని, మిగిలిన శ్లాబుల పన్ను రేటు కూడా తగ్గిపోయిందని అన్నారు.

దేశంలోని 130 కోట్ల మంది జనాభాలో కేవలం కోటిన్నర మంది మాత్రమే పన్ను చెల్లిస్తున్నారన్న విషయం ఎవరూ కాదనలేని సత్యమని, ప్రజలు ఆత్మశోధన చేసుకుని పన్ను బకాయిలను చెల్లించేందుకు ముందుకురావాలని ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు. అప్పుడే దేశం స్వావలంబన దిశగా సాగుతుందని, ఆత్మనిర్భర భారత్ గా రూపొందుతుందని ఆయన అన్నారు. ■

పన్ను సంస్కరణలపై ప్రధానమంత్రి పూర్తి ప్రసంగం కోసం

క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయండి.

https://www.youtube.com/watch?time_continue=4&v=5fIQeIjUJWk&feature=emb_logo



# వ్యవసాయ రంగానికి నవోదయం

ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు, వ్యవసాయ రంగంలో కొత్త అభివృద్ధి శకానికి నాందిపలుకుతాయి. రైతుల జీవనోపాధిపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి కూడా ఈ సంస్కరణలే నిదర్శనం

2024వ సంవత్సరానికల్లా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం తీసుకుంటున్న పలు చర్యల్లో భాగంగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2020 ఆగస్టు 9న ఒక కొత్త పథకాన్ని ప్రారంభించారు. లక్ష కోట్ల రూపాయలతో వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి పేరిట రైతులకు ఆర్థిక సహాయం అందించే సదుపాయాన్ని ప్రధాన మంత్రి ప్రారంభించారు. సామాజిక, సమూహ వ్యవసాయ సదుపాయాలను, పంట దిగుపడి అనంతరం వ్యవసాయ మౌలిక సదుపాయాలను సమకూర్చే కృషిలో భాగంగా, రైతులకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు, వ్యవసాయ ఉత్పత్తి సంఘాలకు ఈ పథకం అండగా ఉంటుంది.

రైతులు తమ ఉత్పత్తులను నిల్వ చేసి, ఎక్కువ ధరకు విక్రయించగలుగుతారు కాబట్టి తమ పంటలకు మరింత ఎక్కువ ధరను సాధించుకోవడానికి అవకాశం ఉంటుంది. వృధాను తగ్గించడానికి, అదనపు విలువను పొందడానికి కూడా వీలుంటుంది. ఈ పథకం ఆమోదించిన 30 రోజుల్లో వెయ్యి కోట్ల రూపాయలు 2,280కి పైగా వ్యవసాయ ఉత్పాదక సంఘాలకు విడుదలయ్యాయి.

ఈ పథకం ప్రారంభోత్సవాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. లక్ష మంది రైతులు, వ్యవసాయ ఉత్పత్తి సంఘాలు, సహకార సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు,

## పి.ఎం. కిసాన్ పథకం ప్రయోజనాలు

2019వ సంవత్సరం ఫిబ్రవరి నెల 24న ప్రారంభమైన పి.ఎం. కిసాన్ పథకం కింద అర్హులైన రైతులకు సంవత్సరానికి 6వేల రూపాయల చొప్పున అందిస్తారు. మూడు సమాన వాయిదాల రూపంలో నగదు బదిలీ ద్వారా ఈ ప్రయోజనం రైతులకు (కొన్ని మినహాయింపులకు లోబడి) అందుతుంది. రైతుల వ్యవసాయ సంబంధమైన అవసరాలకు, కుటుంబానికి చేదోడుగా ఈ ప్రయోజనం అందిస్తారు. యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (యు.పి.ఎ.) ప్రభుత్వం 72 వేల కోట్ల రూపాయల రైతుల రుణాన్ని మాఫీ చేసి కర్జ్ మాఫీ మార్గంలో నడవగా, ఎన్.డి.ఎ. ప్రభుత్వం రుణంతో సంబంధంలేని కర్జ్ ముక్తి పద్ధతిని అమలు చేసింది.

## వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి

- ఇది మధ్యకాల, దీర్ఘకాల రుణ సహాయ సదుపాయ పథకం. పంట దిగుబడి అనంతరం వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ నిర్వహణా సదుపాయాల ఏర్పాటులో పెట్టుబడికి, సమూహ వ్యవసాయ ఆస్తులను సమకూర్చుకోవడానికి రుణ సదుపాయం కల్పిస్తుంది. వడ్డీలో కొంత భాగాన్ని ప్రభుత్వమే చెల్లించే పద్ధతి (ఇంటరెస్ట్ సబ్ వెన్షన్), క్రెడిట్ గ్యారంటీ ద్వారా ఈ పథకం ద్వారా రుణం అందిస్తారు.
- ఈ పథకం గడువు 2020వ సంవత్సరం నుంచి 2029వ సంవత్సరవరకూ ఉంటుంది.
- ఈ పథకం కింద బ్యాంకులు, ఆర్థిక సంస్థలు లక్ష కోట్ల రూపాయలమేర రుణాలు అందిస్తాయి. సంవత్సరానికి 3శాతం ఇంటరెస్ట్ సబ్ వెన్షన్, సి.జి.టి.ఎం.ఎస్.ఇ. పథకం కింద క్రెడిట్ గ్యారంటీ పద్ధతిలో గరిష్టంగా 2 కోట్ల రూపాయల వరకూ రుణాలు ఇస్తారు.

రైతు సంక్షేమ పర్వం

**కిసాన్ రైల్:**

ప్రభుత్వం ప్రారంభించిన మొదటి కిసాన్ రైలు మహారాష్ట్రలోని దేవలాలీ నుంచి బీహార్ లోని దానాపూర్ వరకూ నడుస్తుంది. నాసిక్ రోడ్డు, మన్మాడ్, జలగావ్, భుసవాల్, బుర్హాన్ పూర్, ఖండ్వా, ఇటార్సీ, జబల్ పూర్, కాట్నీ, సాత్నా, మణిక్ పూర్, ప్రయాగ్ రాజ్, చెవోకీ, పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ నగర్, బక్సర్ స్టేషన్ల ద్వారా ప్రయాణిస్తుంది. టన్ను బరువైన సరుకు రవాణాకు గరిష్టంగా 4,001 రూపాయలు చార్జీ వసూలు చేస్తారు. పాలు, కూరగాయలు, పండ్లు వంటి సరుకులను రవాణా చేసే ఈ రైలు జాతీయ శీతలీకరణ గిడ్డంగులకు సరఫరా చేసే జాతీయ గొలుసుకట్టు వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తుంది. రైతులకు తమ ఉత్పత్తులకు సరైన ధర లభించేందుకు ఇది దోహదపడుతుంది.

**సమ్మాన్ నిధి:**

ఈ పథకం ద్వారా 10 కోట్ల మందికి పైగా రైతులకు 90 వేల కోట్ల రూపాయలను బదిలీ చేశారు.

**ఉత్పత్తి:**

కోవిడ్-19 సంక్షోభం ఉన్నా 295.67 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరగవచ్చని అంచనా వేశారు. అంటే 3.7శాతం ఎక్కువ. 2019-20లో ఇది 2.9 శాతంగా నమోదైంది.

**స్టార్టప్:**

వ్యవసాయ రంగానికి సంబంధించిన 346 స్టార్టప్ సంస్థలకు 3,671.75 లక్షల రూపాయల నిధి.

**ఉద్యానవన పంటల సాగు:**

గత ఐదేళ్లలో ఉద్యానవన పంటల సాగులో 10,500 కోట్ల రూపాయలు పెట్టుబడి.

**సంప్రదాయ వ్యవసాయ అభివృద్ధి:**

సేంద్రియ వ్యవసాయం కింద దాదాపు 6 లక్షల హెక్టార్లలో పంటల సాగు జరుగుతోంది. అదనంగా 25 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సేంద్రియ వ్యవసాయం చేపట్టేందుకు పథకం సిద్ధం చేశారు.

**నాట్లు పడిన ప్రాంతం పెరిగింది:**

ఖరీఫ్ సీజన్ లో నాట్లు పడిన ప్రాంతం 13.92 శాతం పెరిగింది. నాట్లు వేసిన ప్రాంతం 774.37 హెక్టార్ల విస్తీర్ణం నుంచి 882.18 హెక్టార్ల విస్తీర్ణానికి పెరిగింది.

దేశవ్యాప్తంగా ఉన్న పౌరులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

పి.ఎం. కిసాన్ పథకం కింద ఎనిమిదిన్నర కోట్ల మంది రైతులకు 17వేల కోట్ల రూపాయల ఆరవ విడత మొత్తాన్ని కూడా ప్రధాని ఈ కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ పథకానికి సంబంధించి నగదు ప్రయోజనాన్ని రైతుల ఆధార్ లింక్డ్ బ్యాంకు ఖాతాలకు నేరుగా బదిలీ చేశారు. దీనితో ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ పది కోట్ల మందికి పైగా రైతులకు 90వేల కోట్ల రూపాయల నగదు ప్రయోజనం అందింది.

## ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలతో ప్రధాన మంత్రి సంభాషణ

ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్న కర్ణాటక, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వివిధ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ప్రతినిధులతో ప్రధాన మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముచ్చటించారు. తమ ఉత్పాదనలకు మరింత ఎక్కువ ధరను పొందేందుకు, గోదాములు నిర్మించదలుచుకున్నామని, గ్రేడింగ్ సార్టింగ్ యూనిట్లను ఏర్పాటు చేయదలచుకున్నామని ఆయా పరపతి సంఘాల్లో సభ్యులైన రైతులు ప్రదానమంత్రికి వివరించారు.

## వ్యవసాయానికి ఆర్థిక ప్రోత్సాహం

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలతో సంభాషించిన అనంతరం ప్రధాన మంత్రి మాట్లాడుతూ, రైతులకు, వ్యవసాయ రంగానికి ఈ పథకం ప్రయోజనం అందించగలదన్న ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. రైతులకు, వ్యవసాయ రంగానికి ఈ పథకం ఆర్థిక ప్రోత్సాహం అందిస్తుందని, ప్రపంచ వేదికపై పోటీపడే స్థాయికి భారతదేశం సామర్థ్యం పెరుగుతుందని అన్నారు.

పంట దిగుబడి అనంతరం గిడ్డంగుల్లో దిగుబడుల నిల్వ, శీతలీకరణ గిడ్డంగుల ఏర్పాటు, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి అంశాల్లో పెట్టుబడులు పెట్టేందుకు మనదేశానికి ఎంతో అవకాశం ఉందని, సేంద్రియ ఆహార, ఫోర్టిఫైడ్ ఆహార రంగాల్లో ప్రపంచ స్థాయిలో ఉనికిని చాటుకునే సామర్థ్యం ఉందని ప్రధాన మంత్రి అన్నారు. వ్యవసాయ రంగంలో స్టార్టప్ కంపెనీలు పెట్టడానికి ఈ పథకం అవకాశం కల్పిస్తుందన్నారు. స్టార్టప్ కంపెనీలు తమ కార్యకలాపాలు వేగిర పరిచేందుకు, దేశంలోని అన్ని ప్రాంతాల్లోని రైతులకు చెంతకు అవి చేరేందుకు అవకాశం ఉంటుందన్నారు.

ఈ పథకం కింద విడుదలైన నిధులు, అదే రోజున పలు దేశాల జనాభాకు సమానమైన దేశ జనాభాకు అందాయంటే ఈ పథకం పరిధి ఎంత విస్తృతమైనదో అర్థంమవుతుందన్నారు. ■

వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి పథకంపై ప్రధానమంత్రి ప్రసంగం కోసం

క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయండి.

https://www.youtube.com/watch?time_continue=3&v=yjcvyvMG5NI&feature=emb_logo



# నవ భారతావని కోసం జాతీయ విద్యా విధానం

**జాతీయ విద్యా విధానం కొత్త జాతి నిర్మాణానికి పునాది వేస్తోంది. విద్య, నైపుణ్యాల ద్వారా యువతకు సాధికారత కల్పిస్తూ కొత్త జాతి నిర్మాణమే లక్ష్యంగా, దేశాన్ని నూతన తరహా అభివృద్ధి వైపు అడుగులు వేయించేలా విద్యా విధానం రూపొందింది.**

మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి దినమైన సెప్టెంబరు 5వ తేదీని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటాం. విద్య అనేది సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మార్పుకోసం ఉపకరించే సాధనంగా డాక్టర్ రాధాకృష్ణన్ అభివర్ణించారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ భావనలోని తత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్లారు. "మన విద్యార్థులు ప్రపంచ పౌరులయ్యేలా, మరో వైపు వారు తమ మూలాలకు కట్టుబడి ఉంటూ, మూలంతో అనుసంధానంగా కొనసాగేలా చూసుకోవాలి." అని ప్రధాన మంత్రి అన్నారు. 2020వ సంవత్సరపు జాతీయ విద్యా విధానం ఇదే భావనను ప్రతిబింబిస్తోంది.

అభివృద్ధికి పునాది

ఉన్నత విద్యపై 2020వ సంవత్సరం ఆగస్టు 7 జరిగిన సమ్మేళనంలో ప్రధాన మంత్రి మాట్లాడుతూ, జాతీయ విద్యా విధానంపై ఆరోగ్యకరమైన వాదోపవాదాలు జరుగుతున్నాయన్నారు. నూతన విద్యా విధానం నవ భారతావని నిర్మాణానికి పునాదులు వేసిందనీ, దేశాన్ని మరింత బలోపేతం చేసేందుకు యువతకు అవసరమైన విద్యను, నైపుణ్యాలను అందించబోతోందనీ అన్నారు. వారు నూతన అభివృద్ధి శిఖరాలకు చేరుకునేందుకు, గరిష్ట

స్థాయిలో అవకాశాలు అందిపుచ్చుకునేందుకు తగిన సాధికారతను కల్పించడమే లక్ష్యంగా విద్యావిధానం రూపొందిందన్నారు.

భారతీయ విద్యావిధానం చాలాకాలం ఎలాంటి మార్పు లేకుండా స్తబ్దుగా ఉండిపోయిందనీ, సమతూకం లేని ప్రాధాన్యతలతో డాక్టర్, ఇంజినీర్, లేక లాయర్ అవడంపై దృష్టిని కేంద్రీకరించేవారనీ, ఆసక్తి, సామర్థ్యం, డిమాండ్ ప్రాతిపదికగా ఎలాంటి ప్రణాళికా ఉండేది కాదనీ, ప్రధాన మంత్రి అన్నారు. విద్యపై విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ ఆశయాలను కూడా జాతీయ విద్యా విధానం ప్రతిబింబిస్తోందనీ, ప్రకృతితో శాంతియుతంగా, సామరస్యంగా జీవించడమే లక్ష్యంగా ఉండాలని టాగూరు పేర్కొన్నారని ప్రధాని తెలిపారు. పరిపూర్ణమైన అధ్యయన మార్గాన్ని జాతీయ విద్యా విధానం విజయవంతంగా సాధించిందని మోదీ చెప్పారు.

సాధికార సమాజ నిర్మాణం

రెండు పెద్ద ప్రశ్నలను దృష్టిలో పెట్టుకుని విద్యా విధానాన్ని రూపకల్పన చేశారు: విద్యా వ్యవస్థ యువతలోని సృజనాత్మకతను, జిజ్ఞాసను, చిత్తశుద్ధితో కూడిన జీవితంపై అభిలాషను ప్రేరేపించే విధంగానే ఉందా? దేశంలో సాధికారత కలిగిన సమాజ నిర్మాణానికి దోహదపడే విధంగానే ఉందా? అన్నవి ప్రశ్నలు. అయితే, ఈ రెండు అంశాలకూ విద్యా విధానం ప్రాధాన్యం ఇచ్చిందన్న సంతృప్తిని ప్రధాన మంత్రి వ్యక్తం చేశారు.

జాతీయ విద్యా విధానం స్థూలంగా మహాత్మాగాంధీ ప్రబోధించిన





**"విద్యావంతుడైన వ్యక్తి, సృజనాత్మకత కలిగి ఉండి, చారిత్రక పరిస్థితులతో, ప్రాకృతిక ప్రతికూలతలతో పోరాడగలిగి ఉండాలి."**

**-డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్**
**భారత మాజీ రాష్ట్రపతి**

తత్వం నుంచి రూపొందింది. ''నయీ తాలీమ్'' లేదా ఆదునిక విద్య, ఏదో ఒక వృత్తి కోసం శిక్షణ ఇవ్వడం మాత్రమే కాదని, మరింత మానవత్వంతో మనిషి ఎదగడమేనని గాంధీజీ చెప్పారు. సిసలైన విద్య అనేది అందరికీ సులభంగా అందుబాటులో ఉండాలని, ప్రతి ఒక్కరికీ తమ దైనందిన జీవితంలో ఉపయోగపడేలా ఉండాలని గాంధీజీ అభిప్రాయపడ్డారు.

ప్రపంచ పౌరులను తయారు చేయనున్న జాతీయ విద్యా విధానం

'ఎలా ఆలోచించాలి' అనే అంశానికి జాతీయ విద్యా విధానం ప్రాధాన్యం ఇస్తుంది. విచారణ, ఆవిష్కరణ, చర్చ, విశ్లేషణ ప్రాతిపదికలుగా కలిగిన అధ్యయన పద్ధతులను పిల్లలకు సూచిస్తుంది. దీనివల్ల విషయాన్ని నేర్చుకుని, తరగతిలో పాలుపంచుకోవాలన్న జిజ్ఞాస పిల్లల్లో పెంపొందుతుంది. తన విద్యా తృష్ణకు తగినట్టుగా విద్యార్థికి తగిన అవకాశాలు లభించేలా ఇది దోహదపడుతుంది. ఒక్కోసారి ఏం జరుగుతుందంటే, ఒక విద్యార్థి ఏదో ఒక కోర్సు చేసిన అనంతరం ఉద్యోగానికి అన్వేషణ ప్రారంభించినపుడు తాను చదివింది ఉద్యోగం అవసరాలకు తగినట్టుగా లేదని తెలుతుంది. మరో వైపు చాలా మంది విద్యార్థులు మధ్యలోనే అర్థంతరంగా కోర్సును వదిలేస్తూ ఉంటారు. ఇలాంటి విద్యార్థుల అవసరాల కోసం మల్టీ ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాంతరాన్ని నూతన విద్యావిధానం కల్పిస్తోంది.

విద్యార్థులు ఏదైనా ఒక కోర్సు నుంచి మధ్యలో వైదొలగిపోయి, తమకు అవసరమైనపుడు తిరిగి చేరే అవకాశాన్ని కల్పించే 'క్రెడిట్ బ్యాంక్' అవకాశాన్ని కూడా జాతీయ విద్యా విధానం కల్పిస్తోంది. ఈ అంశంపై ప్రధాని మాట్లాడుతూ, "ఎవరైనా వ్యక్తి తన నైపుణ్యాలను క్రమం తప్పకుండా మార్చుకుంటూ, వాటిని స్థాయిని పెంపొందించుకుంటూ పోయే నూతన శకంవైపు మనం వెళ్తున్నాం" అన్నారు.

శ్రమశక్తికి ఇచ్చే గౌరవానికే ప్రాధాన్యం

శ్రమ శక్తికి గౌరవం ఇచ్చే అంశంపై కొత్త జాతీయ విద్యా విధానంలో ఎక్కువ శ్రద్ధ చూపించారు. యావత్ ప్రపంచానికీ ప్రతిభా పాటవాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే సామర్థ్యం భారతదేశానికి ఉంది. జాతీయ విద్యా విధానం కూడా ఈ బాధ్యతను నెరవేర్చేలా ఉంది. సాంకేతిక పరిజ్ఞానం ప్రాతిపదికగా కలిగిన అనేక కోర్సులను, పాఠ్యాంశాలను రూపొందించడమే లక్ష్యంగా జాతీయ విద్యావిధానం రూపొందింది.

ఉన్నత విద్యాసంస్థలకు స్వతంత్ర ప్రతిపత్తి

స్వతంత్ర ప్రతిపత్తి ద్వారా ఉన్నత విద్యాసంస్థలకు సాధికారత కల్పించవలసిన అవసరం ఉంది. స్వంతంత్ర ప్రతిపత్తి అనే అంశంపై రెండు రకాల చర్చలు సాగుతున్నాయి. ప్రతి అంశం కచ్చితంగా ప్రభుత్వ అజమాయిషీలోనే జరగాలని ఒక వాదన చెబుతుండగా, అన్ని సంస్థలూ స్వతహాగానే స్వతంత్ర ప్రతిపత్తి కలిగి ఉండి తీరాలని మరో అభిప్రాయం పేర్కొంటోంది. ప్రధాన మంత్రి ఈ అంశాన్ని వివరిస్తూ "మొదటి అభిప్రాయం ప్రభుత్వేతర సంస్థలపై విశ్వాసరాహిత్యం కారణంగానే ఏర్పడింది. స్వతంత్ర ప్రతిపత్తిని ఒక అర్హతగా పేర్కొంటున్నవారు మాత్రం రెండో అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు అభిప్రాయాల మధ్యలో నాణ్యాతతో కూడిన విద్య ఇమిడి ఉంది" అన్నారు.

పటిష్టమైన విద్యాబోధనా వ్యవస్థకు రూపకల్పన

ఉత్తమ వృత్తి విద్యా నిపుణులు, ఉత్తమ పౌరులను ఉపాధ్యాయులు అందించగలిగే పటిష్టమైన విద్యా బోధనా వ్యవస్థను రూపొందించే అంశంపై జాతీయ విద్యా విధానం దృష్టిని కేంద్రీకరించింది. విద్యా బోధన అంశానికి జాతీయ విద్యా విధానంలో గొప్ప ప్రాధాన్యం ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ చెప్పిన ఈ మాటలను ప్రధాన మంత్రి ఉదహరించారు. "విద్య ప్రధాన ఉద్దేశం మంచి నైపుణ్యం కలిగిన ఉత్తమ మానవులను తయారు చేయడం. జ్ఞానసంపద ఆర్జించిన వారిని ఉపాధ్యాయులు మాత్రమే తయారు చేయగలరు" అన్న అబ్దుల్ కలామ్ వ్యాఖ్యలను ప్రధాని ప్రస్తావించారు.


## ఉన్నత విద్య

* ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తిని పెంచాలన్నది జాతీయ విద్యా విధాన లక్ష్యం. 2018 లో 26.3 శాతం ఉన్న ఈ నిష్పత్తిని 2035 కల్లా 3.5 శాతానికి పెంచాలన్నది లక్ష్యం. కొత్తగా 3.5 కోట్ల సీట్లను చేర్చాలన్నది ప్రణాళిక.
* మల్టిపుల్ ఎగ్జిట్ ఆప్షన్లకు అవకాశమిస్తూ అండర్ గ్రాడ్యుయేట్ విద్య. ఉదాహరణకు ఏడాది తర్వాత సర్టిఫికెట్, రెండేళ్ల తర్వాత అడ్వాన్స్‌డ్ డిప్లమా, మూడేళ్ల తర్వాత బ్యాచిలర్ డిగ్రీ, నాలుగేళ్ల తర్వాత బ్యాచిలర్ డిగ్రీ విత్ రీసెర్చ్.
* వివిధ పాఠ్యాంశాల సమగ్ర అధ్యయనానికి, పరిశోధనకు అవకాశం. ఐ.ఐ.టి లకు, ఐ.ఐ.ఎం లకు దీటైన స్థాయిలో విశ్వవిద్యాలయాల ఏర్పాటు.
* ఉపాధ్యాయ విద్య కోసం వివిధ పాఠ్యాంశాలతో 2021వ సంవత్సరానికి జాతీయ స్థాయి వ్యవస్థ ఏర్పాటు. ఏర్పాటు చేయనున్న జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్.సి.టి.ఇ.).
* 2030 కల్లా విద్యా బోధనకు కనీస డిగ్రీ అర్హతగా నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బి.ఇ.డి డిగ్రీ.
* డిజిటల్ మౌలిక సదుపాయాలు, డిజిటల్ పాఠ్యాంశాలు, సామర్థ్యాల నిర్మాణం కోసం ప్రత్యేకంగా పనిచేసే యూనిట్, మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖలో ఏర్పాటు. ఈ-ఎడ్యుకేషన్ అవసరాలను ఈ యూనిట్ అజమాయిషీ చేస్తుంది.

జాతీయ విద్యా విధానంపై ప్రధానమంత్రి పూర్తి ప్రసంగం కోసం క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయండి.

https://www.youtube.com/watch?time_continue=263&v=4SV5rf_DHtE&feature=emb_logo

# 'భారతీయ ఆత్మను సగర్వంగా చాటుదాం'



**స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో శతాబ్దాల చరిత్ర కలిగిన ప్రాచీన సంప్రదాయ విలువలను ప్రస్తావించారు. మహమ్మారి వైరస్ వ్యాప్తి చెందిన కష్ట సమయంలో కూడా అవే విలువలు మనకు మార్గదర్శకాలుగా ఉన్నాయని ఆయన అన్నారు. ఆయన ప్రసంగంలో ముఖ్యాంశాలు**

**నా ప్రియమైన దేశవాసులారా,**
**నమస్కారములు**

- ఆగస్టు 15వ తేదీ, మనలో ఎంతో భావోద్వేగాన్ని నింపుతుంది. త్రివర్ణ పతాకం ఆవిష్కరించడం, స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం, దేశభక్తి గీతాలు ఆలకించడం మనకు ఎంతో ఆనందదాయకమైన విషయాలు. మనమంతా ఒక స్వతంత్ర దేశంలో నివసించడానికి కారణమైన స్వాతంత్ర్య సమరయోధుల, అమరవీరుల త్యాగాలను మనం ఎంతో కృతజ్ఞతా భావంతో స్మరించుకుంటాం.

- మనలో ఉమ్మడిగా ఒక జాతీయ స్ఫూర్తిని ఆవిష్కరించేందుకు దార్శనికులైన మన నాయకులు ప్రపంచంలోని విభిన్న అభిప్రాయాలను కలబోశారు. అణచివేత విధానాల విదేశీ పాలన నుంచి భరత మాతకు విముక్తి కలిగించి, బాలల భవిష్యత్తును రక్షించేందుకు వారెంతో అంకిత భావంతో కృషి చేశారు.

- స్వాతంత్ర్యోద్యమానికి మహాత్మా గాంధీ మార్గదర్శక జ్యోతి కావడం మన అదృష్టం. సాధువర్తనుడుగా, రాజకీయ నాయకుడుగా ఆయన ఒక అద్భుతం. అలాంటి అద్భుతాలు భారతదేశంలో మాత్రమే జరుగుతాయి. గాంధీజీ బోధనల ద్వారా ప్రపంచం కూడా ఉపశమనం పొందుతుంది.

- ప్రపంచమంతా ప్రాణాంతకమైన ఓ వైరస్ సంక్షోభంలో చిక్కుకుంది. అన్ని కార్యకలాపాలను విచ్ఛిన్నం చేయడమేకాక, భారీ ఎత్తున ప్రాణాలను కూడా ఈ వైరస్ బలిగొన్నది. గతంలో మన సాగించిన జీవనాన్ని ఈ మహమ్మారి వైరస్ సమూలంగా మార్చివేసింది.

- వైరస్ విసిరిన సవాలును ముందుగానే పసిగట్టగలిగిన కేంద్ర ప్రభుత్వం సకాలంలోనే బలంగా ప్రతిస్పందించింది. ఎంతో సువిశాలమైన, విభిన్నమైన సంస్కృతుల భారీ జనసాంద్రత కలిగిన మన దేశంలో ఈ సవాలును ఎదుర్కోవాలంటే మానవాతీత శక్తితో కృషి చేయక తప్పదు.

- మహమ్మారి వైరస్ తో పోరాటంలో ముందు వరుసలో ఉన్న వైద్యులు, నర్సులు, ఆరోగ్య కార్యకర్తలకు మనజాతి ఎంతగానో రుణపడి ఉంది. వారు మన జాతీయ వీరులు. మన జీవితాలు, జీవనోపాధిని రక్షించేందుకు వారు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పని చేస్తున్నారు.

- పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లో ఆంఫన్ తుపాను మనకు తీవ్ర నష్టం కలిగించింది. ప్రకృతి వైపరీత్య నిర్వహణా బృందాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంస్థలు, అప్రమత్తమైన పలువురు పౌరులు చేసిన విస్తృతమైన కృషి ప్రాణ నష్టాన్ని తగ్గించింది. ఈశాన్య, తూర్పు రాష్ట్రాల్లో మన వాళ్ల జీవితాలను వరదలు విచ్ఛిన్నం చేస్తూ వస్తున్నాయి. ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల నడుమ బాధల్లో ఉన్న వారికి అండగా నిలిచేందుకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావడం చాలా గొప్పవిషయం.

- మహమ్మారి వైరస్ తాకిడికి పేదలు, రోజువారీ కూలీలు తీవ్రంగా దెబ్బతిన్నారు. 'ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన' వంటి పథకాలను ప్రవేశపెట్టడం ద్వారా కోట్లాది మంది ప్రజలు తమ జీవనోపాధిని పొందేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంది.

ఉద్యోగాలు, ఉపాధి కోల్పోయిన వారికి ఉపశమనం కలిగించింది.

● దేశంలో ఏ కుటుంబం కూడా ఆకలి బాధలు పడకూడదన్న లక్ష్యంతో బాధితులకు ఉచితంగా ఆహార ధాన్యాలను ప్రభుత్వం పంపిణీ చేసింది. ప్రతి నెలా 80 కోట్ల మంది ప్రజలకు సహాయం అందించేందుకు నిర్వహిస్తున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార పంపిణీ కార్యక్రమం గడువును 2020 నవంబరు నెలాఖరువరకూ పొడిగించారు.

● 'వందే భారత్ మిషన్' కార్యక్రమం కింద పది లక్షల మందికి పైగా భారతీయులను తిరిగి స్వదేశం రప్పించారు. ఎన్నో సవాళ్లతో కూడిన ఈ కష్టకాలంలో ప్రజల ప్రయాణాలు, సరుకుల రవాణా కోసం రైల్వే శాఖ పలు సర్వీసులను నడుపుతూ వస్తోంది. .

● ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్ కు తాత్కాలిక సభ్యత్వం కోసం జరిగిన ఎన్నికల్లో వెల్లువెత్తిన మద్దతు, అంతర్జాతీయంగా మనకు ఉన్న సుహృద్భావ సంబంధాలకు నిదర్శనం.

● భారతదేశపు స్వావలంబన అంటే, ప్రపంచంలోని ఏ దేశంతోనో జట్టుకట్టడం, లేదా ఏ దేశానికో దూరం కావడం కాదు. సొంతంగానే స్వయం సమృద్ధి సాధించడం.

● మన పొరుగున ఉన్న కొందరు విస్తరణ వాదంతో దుస్సాహసానికి పాల్పడ్డారు. అయితే సరిహద్దుల రక్షణలో మన వీర సైనికులు ఏకంగా తమ ప్రాణాలనే ఫణంగా పెట్టారు. గాల్వాన్ లోయ అమర వీరులకు దేశం సెల్యూట్ చేస్తోంది.

● వ్యవసాయ రంగంలో అనేక గొప్ప సంస్కరణలను ప్రవేశపెట్టాం. ఇపుడు రైతులు ఎలాంటి ఆంక్షలు లేని వాణిజ్యం సాగించి, తమ ఉత్పాదనలకు మంచి ధరను దేశంలో ఎక్కడైనా సాధించుకోవచ్చు. రైతులపై ఉన్న కొన్ని ఆంక్షలను సడలించేందుకు నిత్యావసర సరకుల చట్టాన్ని కూడా సవరించుకున్నాం.

● 2020వ సవంత్సరంలో మనం కొన్ని పాఠాలు నేర్చుకున్నాం. వాతావరణంలో విపరీతమైన మార్పులాగానే మహమ్మారి వైరస్ కూడా ప్రపంచ వ్యాప్తంగా సమాజాన్ని మేల్కొలిపింది. నా అభిప్రాయం ప్రకారం అయితే, ఆర్థిక ప్రయోజనాలతో కూడిన సహకార ఒప్పందాలకంటే, మానవతా విలువలతో కూడిన సహకారం ప్రస్తుత పరిస్థితుల్లో చాలా ముఖ్యం.

● మనమంతా ప్రకృతిమాత ముందు సమానమే అన్నది తెలుసుకోవడం మనం నేర్చుకున్న రెండవ పాఠం. మన మనుగడకు, అభివృద్ధికి మనతో సహజీవనం చేసే వారిపై ఆధారపడుతున్నాం. మానవ కల్పిత విభేదాలకు అతీతంగా మనం ఎదగాల్సిన అవసరం ఉందన్న సత్యాన్ని ఇది ధ్రువీకరిస్తోంది.

● ఆరోగ్య రక్షణకు సంబంధించిన మౌలిక సదుపాయాలను బలోపేతం బలోపేతం చేసి తీరాలన్నది మనం నేర్చుకున్న మూడవ పాఠం. కోవిడ్-19పై జరిగే పోరాటంలో ప్రభుత్వ ఆసుపత్రులు, పరిశోధనా శాలలు ముందువరుసలో ఉన్నాయి.

● నాలుగవ పాఠం సైన్స్ టెక్నాలజీకి సంబంధించినది. లాక్ డౌన్ సమయంలోనూ, లాక్ డౌన్ సడలింపు లోనూ, ఇన్ ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీ బలమైన పరిపాలనా ఉపకరణంగా, విద్య, వాణిజ్య, కార్యాలయ పనులకు, సామాజిక సంబంధాలకు సాధనంగా ఆవిర్భవించింది.

● జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనితో భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లు అవకాశాలుగా మారి, నవ భారత నిర్మాణానికి బాటలు వేసే అవకాశం ఉంది.

● విద్యారంగంలో సమ్మిళిత, సృజనాత్మక, సంస్థాగత సంస్కృతిని జాతీయ విద్యా విధానం మరింత బలోపేతం చేస్తుంది. పసి హృదయాలు స్వతహాగా, సహజంగా ఎదగడానికి వీలుగా మాతృభాషలో విద్యా బోధనకు జాతీయ విద్యా విధానం ప్రాధాన్యం ఇచ్చింది.

● రామజన్మభూమి సమస్య న్యాయ ప్రక్రియ ద్వారా పరిష్కారమైంది. ఈ విషయంలో సుప్రీంకోర్టు తీర్పును సంబంధిత వర్గాలన్నీ గౌరవ భావంతో ఆమోదించాయి. దీనితో శాంతి, అహింస, ప్రేమ, సామరస్య భావనలతో కూడిన భారతీయ సంప్రదాయ విలువలు ప్రపంచం ముందు ఆవిష్కృతమయ్యాయి.

सर्वे भवन्तु सुखिनः, सर्वे सन्तु निरामयाः।
सर्वे भद्राणि पश्यन्तु, मा कश्चिद् दःखभाग् भवेत्॥

విశ్వ సౌభాగ్యంపై ఈ ప్రార్థనలో ఇమిడి ఉన్న సందేశం, మానవాళికి భారతదేశం ఇచ్చిన విభిన్నమైన కానుక.

74 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మీ అందరికీ మరోసారి అభినందనలు తెలియజేస్తున్నాను. మీకు మంచి ఆరోగ్యం, చక్కని భవిష్యత్తు కలగాలని ఆకాంక్షిస్తున్నాను.

కృతజ్ఞతలతో,
జైహింద్!

గౌరవ రాష్ట్రపతి పూర్తి ప్రసంగం కోసం క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయండి

https://www.youtube.com/watch?v=cK38nEOuT8M

# # ఆత్మ నిర్భర్





# భారత్ - నూతన అభివృద్ధి మంత్రం

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోట బురుజు నుంచి మాట్లాడుతూ 130 కోట్ల భారతీయుల అభివృద్ధికి ప్రేరణగా నిలిచే స్వయం సమృద్ధ భారత మంత్రమే పఠించారు.

74వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించేందుకు చరిత్రాత్మక ఎర్రకోట బురుజు దగ్గరకు వచ్చిన ప్రధన మంత్రి, కరోనా సంక్షోభ సమయంలో దేశం సాగిస్తున్న పోరాటానికి నాయకత్వం వహిస్తున్నారు. దేశం ఎదుర్కొంటున్న సవాళ్ళ గురించీ, నెలకొన్న గంభీర వాతావరణం గురించీ ఆయనకు స్పష్టంగా తెలుసు. 130 కోట్ల జాతిని జాగృతం చేయటానికి ఆయన దగ్గర ఒక శక్తిమంతమైన మంత్రముంది. అదే 'ఆత్మ నిర్భర్ భారత్'.. స్వయం సమృద్ధ భారతదేశం. ఆ మార్గమే భారత్ ను మిగిలిన దేశాల సరసన తన కీర్తిని చాటుకునేలా చేసింది.

''ఈ 21వ శతాబ్దపు మూడో దశాబ్దమే మన కలలు సాకారమయ్యే దశాబ్దంగా మిగిలిపోవాలి. కరోనా ఒక పెద్ద అవరోధం. కానీ స్వయం సమృద్ధ భారత్ అనే విజయపథాన మనం దూసుకుపోతున్నప్పుడు నిరోధించగలిగేంత పెద్దది మాత్రం కాదు'' అన్నారు ఆయన.

గంటా 27 నిమిషాలపాటు సాగిన ఆయన ప్రసంగంలో ప్రధాని ఈ ఎదుగుదల సూత్రాన్ని ముందుకు నడిపించే సుదీర్ఘ వ్యూహాన్ని సవివరంగా మన ముందుంచారు. ప్రతి సంక్షోభాన్నీ ఒక అవకాశంగా మార్చుకునే దేశ ప్రజల పట్టుదలను గుర్తు చేశారు.

ప్రపంచం కోసం తయారు చేయాలంటే 'మేక్ ఇన్ ఇండియా'కు కట్టుబడాలని దేశాన్ని కోరారు. స్వావలంబన అంటే కేవలం మన దేశం కోసమే మనం తయారు చేసుకోవటం కాదని, మన రెక్కలు పరచుకొని ప్రపంచానికి దగ్గరవ్వాలని సూచించారు.

కరోనా మహమ్మారి మీద పోరాటానికి కరోనా యోధులు ఎంత ధైర్యంగా వ్యవహరిస్తున్నారో ప్రధాని వివరించారు. అదే సమయంలో ప్రపంచ సోదరభావాన్ని చెదరగొడుతున్న కొంతమంది విస్తరణ వాదుల ధోరణి,

విధానాల మీద కూడా ఆయన విరుచుకుపడ్డారు.

మహాత్మాగాంధీ 150 జయంతి సంవత్సరంలో ప్రజలు భారతదేశాన్ని బహిరంగ మలవిసర్జన రహిత దేశంగా మార్చాలన్న ప్రతిజ్ఞను నెరవేర్చటం పట్ల ప్రధాని అభినందనలు తెలియజేశారు.

గ్రామీణ భారతంలో అత్యంత అధునాతన మౌలిక సదుపాయాల కల్పన మీద దృష్టి సారిస్తూ, అభివృద్ధికి ఇంటర్నెట్ అనుసంధానమే కీలకమన్న విషయాన్ని గుర్తించామన్నారు. అందుకే 1000 రోజుల్లో ఆరు లక్షల గ్రామాలను ఆప్టికల్ ఫైబర్ నెట్ వర్క్ తో అనుసంధానించాలన్న లక్ష్యం నిర్దేశించారు.

పౌరసత్వ సవరణ చట్టం కావచ్చు, ఎస్సీ, ఎస్టీ, ఒబిసి ల రిజర్వేషన్లు కావచ్చు, అస్సాం, త్రిపుర లలో చరిత్రాత్మక శాంతి ఒప్పందాలు కావచ్చు, రక్షణ దళాల అధిపతి నియామకం కావచ్చు, లేదా కర్తార్ పూర్ సాహిబ్ కారిడార్ నిర్మాణం కావచ్చు.. చరిత్ర సృష్టించటానికి. అసాధారణ విన్యాసాల సాధనకు భారత్ సాక్షిగా నిలిచింది. జన్ ధన్ ఖాతాలు 40 కోట్ల మైలురాయి దాటాయని, దీంతో నిరుపేదలు కోవిడ్ సంక్షోభ సమయంలోనూ నేరుగా ఖాతాల్లోకి డబ్బు అందుకోగలిగారని ప్రధాని అన్నారు.

> **కరోనా సంక్షోభ సమయంలోనూ భారత ప్రభుత్వం వ్యవసాయ మౌలిక సదుపాయాలకోసం రూ. 1,00,000 కోట్లు కేటాయించింది. ఈ మౌలిక సదుపాయం రైతుల సంక్షేమం కోసమే. వాళ్ళు తమ ఉత్పత్తులకు మెరుగైన ధరలు పొందగలుగుతారు. విదేశీ మార్కెట్లలో సైతం అమ్ముకోవచ్చు.**

ఒడిదుడుకులు ఎదురైనా, దేశ ఆర్థికవ్యవస్థను తీర్చిదిద్దటంలో మధ్యతరగతి పాత్రను ప్రధాని అభినందించారు. ఈ సందర్భంగా జాతీయ డిజిటల్ ఆరోగ్య ప్రణాళికను ప్రకటించారు.

ప్రాజెక్ట్ టైగర్ తరహాలోనే ప్రాజెక్ట్ లయన్, ప్రాజెక్ట్ డాల్ఫిన్ ను కూడా ప్రధాన మంత్రి ప్రకటించారు. రామజన్మ భూమి విషయంలో గౌరవ సుప్రీంకోర్టు నిర్ణయాన్ని ఆమోదించటంలో దేశం చూపిన నిగ్రహాన్ని ఆయన పొగిడారు. శాంతి, సమైక్యత, సామరస్యం అనే మూడు లక్షణాలు స్వయం సమృద్ధ భారత్ కు బలం అవుతాయన్నారు.



## ప్రధాని ప్రసంగంలోని ముఖ్యాంశాలు:

### అందరికీ 74వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

నా దేశ ప్రజలారా, ఈ శుభ సందర్భంలో మీ అందరికీ శుభాకాంక్షలు, శుభాభినందనలు.

### కరోనా యోధులకు వందనం

ఈ అసాధారణ కరోనా సంక్షోభసమయంలో కరోనా యోధులు సేవా పరమో ధర్మః అనే మంత్రానికి కట్టుబడ్డారు. డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, ఆంబులెన్స్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, పోలీసులు. రక్షక దళాలు, మరెంతో మంది రేయింబవళ్ళూ నిరవధికంగా పనిచేస్తున్నారు.

### వరద బాధితుల కుటుంబాలకు సంఘీభావం

దేశంలో అనేక చోట్ల ప్రకృతి వైపరీత్యాల కారణంగా పలువురు ప్రాణాలు కోల్పోవటం పట్ల విచారం వ్యక్తం చేస్తూ, సాటి పౌరులకు ఈ విపత్కర సమయంలో తన పూర్తి అండదండలుంటాయని హామీ ఇచ్చారు.



## భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి స్ఫూర్తి

భారత స్వాతంత్ర్య పోరాటం యావత్ ప్రపంచానికీ ప్రేరణ అయింది. విస్తరణవాదం కొన్ని దేశాలను బానిసత్వంలోకి నెట్టింది. భయంకర యుద్ధాల మధ్య కూడా భారత్ తన స్వాతంత్ర్య పోరాటానికి విఘాతం కలుగనివ్వలేదు.

## స్వయం సమృద్ధ భారత్ సంకల్పం

కోవిడ్ సంక్షోభం నడుమ 130 కోట్ల భారతీయులు స్వయం సమృద్ధంగా ఉండాలని దీక్ష తీసుకోగా, భారత్ మనసులో ఆత్మనిర్భర్ భారత్ నిలిచింది. ఈ కల ఒక ప్రతిజ్ఞగా మారుతోంది. ఆత్మ నిర్భర్ భారత్ 130 కోట్ల భారతీయులకు ఒక మంత్రం. సోదర భారతీయుల సామర్థ్యాలు, విశ్వాసం, శక్తి మీద నాకు నమ్మకముంది. మనం ఏదైనా చెయ్యాలని అనుకుంటే సాధించేదాకా విశ్రమించం.

## ప్రపంచ ఆర్థిక రంగంలో పోషించాల్సిన కీలకపాత్ర

ఈరోజు ప్రపంచమంతా అనుసంధానమైంది. పైగా పరస్పరాధితం కూడా. అందుకే ప్రపంచ ఆర్థిక రంగంలో భారత్ కీలకపాత్ర పోషించాల్సి ఉంది. ముందు భారత్ స్వయం సమృద్ధం కావాలి. వ్యవసాయం, అంతరిక్షం నుంచి ఆరోగ్యం దాకా భారత్ ఆత్మ నిర్భర్ కావటానికి చర్యలు తీసుకుంటోంది.

అంతరిక్ష రంగంలో పెట్టుబడులకు అవకాశమివ్వటం వలన యువతకు కొత్త ఉపాధి అవకాశాలొస్తాయి. వాళ్ళ నైపుణ్యం పెంచుకునే వీలుంటుంది.

## కరోనా సమయంలో పెరిగిన ఎగుమతులు

కొద్ది నెలల కిందట మనం ఎన్95 మాస్కులు, పిపిఇ కిట్లు, వెంటిలేటర్లు దిగుమతి చేసుకునేవాళ్ళం. కానీ ఇప్పుడు ఈ సంక్షోభంలో మనం వాటిని తయారు చేసుకోవటమే కాదు, ప్రపంచ వ్యాప్తంగాఎగుమతి చేయగలుగుతున్నాం.

## ప్రపంచం కోసం తయారీ

'మేకిన్ ఇండియా'కు తోడుగా మనం 'ప్రపంచం కోసం తయారీ' మంత్రాన్ని జపించాలి.

> **జాతీయ విద్యావిధానంలో జాతీయ పరిశోధనా వ్యవస్థ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టిన విషయం గమనించే ఉంటారు.. ఎందుకంటే, పురోగతి చెందాలంటే దేశం సరికొత్త ఆవిష్కరణల పై దృష్టిపెట్టాలి. అలా పరిశోధనలకు ప్రాధాన్యమివ్వడమే, ఈ పోటీ ప్రపంచంలో భారత్ ను ముందుకు నడిపిస్తుంది.**

## ఎదుగుదలకు ప్రేరణగా పైప్ లైన్ ప్రాజెక్ట్

రూ. 110 లక్షల కోట్ల జాతీయ మౌలిక సదుపాయ పైప్ లైన్ ప్రాజెక్ట్ మన మొత్తం మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ప్రేరణ అవుతుంది. ఇప్పుడు మనం బహుళ నమూనా అనుసంధాన మౌలిక సదుపాయాల మీద దృష్టిపెడదాం. ఒంటరిగా ఎంతమాత్రమూ పనిచేయలేం. మనం సమగ్ర, సమీకృత సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమివ్వాలి. వివిధ రంగాల్లో 7,000 ప్రాజెక్టులు కూడా గుర్తించాం. ఇది మౌలిక సదుపాయాల రంగంలో విప్లవం తెస్తుంది.

## ప్రధాన ఆహారోత్పత్తి దేశంగా భారత్

మన ముడిసరకు విదేశాలకు వెళ్ళి తయారైన సరకు తిరిగి

మనదేశానికి రావటం ఇంకా ఎన్నాళ్ళు? ఒకప్పుడు మన వ్యవసాయ రంగం బాగా వెనుకబడి ఉండేది. అప్పట్లో మన జనాన్ని ఎలా పోషించాలన్నది పెద్ద సమస్య. నేడు మన దేశాన్నే కాదు, ఎన్నో ప్రపంచదేశాలను పోషించగలం. స్వయం సమృద్ధమంటే దిగుమతులు తగ్గించటమే కాదు, మన నైపుణ్యాన్ని, సృజనాత్మకతను పెంచుకోవటం కూడా.

## కరోనా వేళ పెరిగిన విదేశీ పెట్టుబడులు

భారత్ లో చేపడుతున్న సంస్కరణలను యావత్ ప్రపంచం గమనిస్తోంది. ఫలితంగా, రికార్డులు బద్దలుకొట్టే స్థాయిలో దేశంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవాహం మొదలైంది. కోవిడ్ సంక్షోభ సమయంలోనూ విదేశీ పెట్టుబడులు18% పెరిగాయి.

> **ఆరు లక్షలకు పైగా గ్రామాల్లో వేలు, లక్షల కిలో మీటర్ల ఆప్టిక్ ఫైబర్ వేస్తాం. 1000 రోజుల్లోగా ఆరు లక్షలకు పైగా గ్రామాలను ఆప్టిక్ ఫైబర్ తో అనుసంధానం చేయాలని నిర్ణయించాం**

## జన్ ధన్ ఖాతాల విజయగాథ

దేశంలో ఇన్ని లక్షల కోట్లు నేరుగా పేద ప్రజల జన్ ధన్ ఖాతాల్లోకి బదలీ అవుతాయని ఎవరు ఊహించారు? రైతులకు లబ్ధి చేకూరేలా ఎపిఎంసి చట్టంలో అంతటి పెనుమార్పు ఎవరు ఊహించారు? ఒకదేశం-ఒక రేషన్ కార్డు, ఒకదేశం-ఒకపన్ను విధానం, ఇన్సాల్వెన్సీ బ్యాంకరప్టసీ కోడ్, బాంకుల విలీనం నేడు వాస్తవరూపం దాల్చాయి.

## మహిళా సాధికారత

మనం మహిళాసాధికారత కోసం కృషి చేశాం. నావికా దళం, వైమానిక దళం మహిళలను పోరాట విభాగాల్లోకి నాయకత్వ బాధ్యతల్లోకి తీసుకున్నాయి. ట్రిపుల్ తలాక్ రద్దు చేశాం. శానిటరీ పాడ్స్ కేవలం రూపాయికే ఇస్తున్నాం.



## కార్మిక శక్తికి వందనం

నా దేశ ప్రజలారా, మనవాళ్ళు అంటూ ఉంటారు - సామర్థ్యమూలం స్వాతంత్ర్యం, శ్రమ మూలం వైభవం అని. ఏ సమాజ బలం, ఏ దేశ స్వేచ్ఛ అయినా దాని శక్తి వల్లనే. సంపదకూ, పురోగతికీ మూలం దాని కార్మిక శక్తే.

## గరీబ్ కళ్యాణ్ రోజ్ గార్ అభియాన్

7 కోట్ల పేద కుటుంబాలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. రేషన్ కార్డు ఉన్నా లేకపోయినా 80 కోట్ల మందికి పైగా ఉచిత ఆహార పదార్థాలు ఇచ్చాం. రూ. 90 వేల కోట్లకు పైగా ధనం నేరుగా బాంకు ఖాతాల్లోకి బదలీ చేశాం. గ్రామాల్లోని నిరుపేదలకు ఉపాధి కల్పించటానికి 'గరీబ్ కల్యాణ్ రోజ్ గార్ అభియాన్' ప్రారంభించాం.

## స్థానికత కోసం నినదిద్దాం

స్థానికత కోసం నినదిద్దామనే ప్రచారం, దారిద్ర్య రేఖకు దిగువన ఉండే ప్రజలలో నైపుణ్యాల కల్పన, నైపుణ్యాల పెంపు ద్వారా వారి ఆర్థిక వ్యవస్థ స్వయం సమృద్ధం అవుతుంది.

## ఆకాంక్షాపూరిత జిల్లాల అభివృద్ధి

దేశంలోని అనేక ప్రాంతాలు అభివృద్ధిలో బాగా వెనుకబడ్డాయి. అలాంటి ఆకాంక్షాపూరితమైన 110కి పైగా జిల్లాలను ఎంచుకొని అక్కడి ప్రజలకు మెరుగైన విద్య, మెరుగైన వసతులు, మెరుగైన ఉపాధి అవకాశాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

## వ్యవసాయ మౌలిక సదుపాయ నిధి



స్వయం సమృద్ధ భారతానికి ఒక ముఖ్యమైన ప్రాథమ్యం ఉంది. అదే స్వయం సమృద్ధ వ్యవసాయం, స్వయం సమృద్ధ రైతులు. ఈ దేశపు రైతుకు ఆధునిక మౌలిక వసతులు కల్పించేందుకు కొద్ది రోజుల కిందటే లక్ష కోట్ల రూపాయలతో వ్యవసాయ మౌలిక సదుపాయ నిధి ఏర్పాటు చేశాం.

## జల్ జీవన్

ఇదే ఎర్రకోట నుంచి నిరుడు నేను జల్ జీవన్ మిషన్ ప్రకటించాను. ఈ రోజు ఈ మిషన్ కింద ప్రతి రోజూ లక్షకు పైగా ఇళ్లకు నీళ్ళ కనెక్షన్లు అందుతున్నాయి.

## మధ్యతరగతి ప్రజల శక్తి

మధ్య తరగతి నుంచి వచ్చే వృత్తి నిపుణులు భారతదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా తమదైన ముద్ర వేస్తున్నారు. మధ్య తరగతికి అవకాశం కావాలి, ప్రభుత్వ జోక్యం నుంచి స్వేచ్ఛ కావాలి.

## అందరికీ ఇళ్ళు

మీ ఇంటి ఋణం వాయిదాల చెల్లింపు కాలంలో మొత్తం రూ. 6 లక్షల వరకు రాయితీ రావటం ఇదే మొదటి సారి. అసంపూర్ణంగా మిగిలిపోయిన ఇళ్ళ నిర్మాణం పూర్తి చేయటానికి నిరుడే రూ. 25 వేల కోట్లతో ఒక నిధి ఏర్పాటు చేశాం.

## జాతీయ విద్యా విధానం

స్వయం సమృద్ధ భారత్ నిర్మాణానికి, ఆధునిక భారత్ నిర్మాణానికి, సరికొత్త భారత్ నిర్మాణానికి, సుసంపన్న భారత్ నిర్మాణానికి దేశ విద్యావిధానం చాలా ముఖ్యం. ఈ ఆలోచనతోనే దేశానికి ఒక కొత్త జాతీయ విద్యావిధానం వచ్చింది.

## డిజిటల్ ఇండియా ప్రచారం

డిజిటల్ ఇండియా ప్రచారం ఫలితం ఏమిటో మనం కరోనా సమయంలో చూశాం. కేవలం గత నెలలోనే దాదాపు రూ. 3 లక్షల కోట్ల లావాదేవీలు భీమ్ యుపిఐ ఒక్కదానితోనే జరిగాయి.

## అందరికీ ఇంటర్నెట్

2014 కు ముందు దేశంలో కేవలం 5 డజన్ల పంచాయితీలు మాత్రమే ఆప్టికల్ ఫైబర్ తో అనుసంధానమయ్యాయి. గడిచిన ఐదేళ్లలో దేశంలోని 1.5 లక్షల గ్రామ పంచాయితీలకు ఆ సౌకర్యం ఏర్పడింది. వచ్చే 1000 రోజుల్లో ఆరు లక్షల గ్రామాలూ ఆప్టికల్ ఫైబర్ తో అనుసంధానమవుతాయి.

> **కరోనా సంక్షోభపు తొలి దశలో ఒక రోజులో 300 పరీక్షలకే అవకాశముండేది. కానీ అతి తక్కువ సమయంలోనే రోజుకు 7 లక్షలకు పైగా పరీక్షలు చేయగలమని మనవాళ్లు నిరూపించారు. రూ. 300 తో మొదలై 7 లక్షలకు చేరాం!**

## మహిళాశక్తికి వందనం

నా ప్రియమైన పౌరులారా, మన అనుభవం చెబుతున్నదేంటంటే భారత్ లో మహిళా శక్తికి అవకాశం ఇచ్చినప్పుడల్లా వాళ్ళు దేశానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చారు. దేశాన్ని బలోపేతం చేశారు. ఈ రోజు మహిళలు భూగర్భ బొగ్గు గనుల్లో పని చేయటమే కాదు, యుద్ధ విమానాలనూ నడుపుతున్నారు. సమున్నత శిఖరాలు అందుకుంటున్నారు.

## జన్ ధన్ లబ్ధిదారుల్లో మహిళలే ఎక్కువ

దేశంలో ప్రారంభించిన 40 కోట్ల జన్ ధన్ ఖాతాల్లో దాదాపు 22 కోట్లు మహిళలవే. కరోనా సమయంలో ఏప్రిల్, మే, జూన్

నెలల్లోనే మహిళల ఖాతాల్లోకి దాదాపు రూ. 30,000 కోట్లు నేరుగా బదలీ అయ్యాయి.

## కరోనా పరీక్షలకు లాబ్ లు

కరోనా మొదలైనప్పుడు మన దేశంలో కరోనా పరీక్షలకు ఒకే ఒక లాబ్ ఉండేది. ఈ రోజు దేశంలో 1,400 కు పైగా లాబ్ లు ఉన్నాయి.

## నేషనల్ డిజిటల్ హెల్త్ మిషన్

ఈ రోజు నుంచి మరో పెద్ద ప్రచారం మొదలు కాబోతోంది. అదే నేషనల్ డిజిటల్ హెల్త్ మిషన్. ప్రతి భారతీయుడికీ ఒక ఆరోగ్య కార్డు ఇస్తాం. నేషనల్ డిజిటల్ హెల్త్ మిషన్ భారత ఆరోగ్య రంగంలో సరికొత్త విప్లవం తెస్తుంది. మీరు చేయించుకునే అన్ని పరీక్షలూ, ప్రతి వ్యాధీ, ఏ డాక్టర్ ఎప్పుడు ఏ మందిచ్చారు, నీ రిపోర్టులు, ఈ సమాచారమంతా ఈ ఒక్క ఆరోగ్య కార్డులోనే ఉంటుంది.

> **తూర్పు ప్రాంతాన్ని గ్యాస్ పైప్ లైన్ తో అనుసంధానం చేస్తూ, కొత్త రైలు మార్గపు మౌలిక సదుపాయాలు. కొత్త నౌకాశ్రయాలతో తూర్పు ప్రాంత ప్రత్యేక సరకు రవాణా మార్గాన్ని ఒక సంపూర్ణ దృక్పథంతో అభివృద్ధి చేస్తున్నాం.**

## కరోనా వాక్సిన్

ఈ రోజు ఒకటీ, రెండూ కాదు..మూడు కరోనా వాక్సిన్లు మన దేశంలో పరీక్షల దశలో ఉన్నాయి. శాస్త్రవేత్తలు పచ్చజెండా ఊపిన వెంటనే ఆ వాక్సిన్లు పెద్ద ఎత్తున తయారు చేయటానికి దేశం సిద్ధంగా ఉంది.

## జమ్మూ-కాశ్మీర్ లో అభివృద్ధి శకం

ఇది జమ్మూ, కాశ్మీర్ లో సరికొత్త అభివృద్ధి యాత్రా సంవత్సరం. మహిళలకు, దళితులకు హక్కులు వచ్చిన సంవత్సరం. శరణార్థులు తలెత్తుకొని గౌరవంగా జీవించే



అవకాశమిచ్చిందీ ఈ సంవత్సరమే. జమ్మూ, కాశ్మీర్ లో స్థానిక సంస్థల ప్రతినిధులు అభివృద్ధిలో నవశకానికి చురుగ్గా పాటుపడుతున్నారని చెప్పుకోవటం మనందరికీ గర్వకారణం.

## కార్బన్ తటస్థ ప్రాంతంగా లద్దాఖ్

నిరుడు లద్దాఖ్ ను కేంద్రపాలిత ప్రాంతంగా చేయటం ద్వారా ఎంతో కాలంగా అక్కడి ప్రజల ఆకాంక్షను నెరవేర్చాం. సమున్నత హిమాలయ శిఖరాల మీద ఉన్న లద్దాఖ్ ఈ రోజు అభివృద్ధిలో మరిన్ని శిఖరాలు అందుకోబోతోంది. సేంద్రియ రాష్ట్రంగా సిక్కిం తనదైన ముద్ర వేసినట్టే, కార్బన్ తటస్థ ప్రాంతంగా లద్దాఖ్ నిలవబోతోంది. ఈ దిశలో పనులు జరుగుతున్నాయి.

## కాలుష్య నివారణ ప్రచారం

ఎంపిక చేసిన 100 నగరాలలో కాలుష్యం తగ్గించటానికి ఒక సంపూర్ణ విధానంతో ప్రత్యేక ప్రచారోద్యమం చేపడుతున్నాం.

## ప్రాజెక్ట్ లయన్, ప్రాజెక్ట్ డాల్ఫిన్

భారత్ తన జీవవైవిధ్యాన్ని కాపాడుకోవటం పట్ల ఆతృతతో ఉంది. ఈ మధ్యనే పులుల సంఖ్య చాలా వేగంగా పెరిగింది. ఇప్పుడు ఆసియా సింహాల కోసం కూడా ఒక ప్రాజెక్ట్ మొదలవుతోంది. అదేవిధంగా ప్రాజెక్ట్ డాల్ఫిన్ కూడా ప్రారంభిస్తున్నాం.

## మన వీర సైనికులకు వందనం

ఎల్.ఒ.సి నుంచి ఎల్.ఎ.సి దాకా మన దేశ సార్వభౌమత్వం మీద ఎవరు కన్నేసినా యావత్ భారత్, యావత్ భారత్ సైన్యం అదే భాషలో సమాధానమిచ్చింది. భారత సార్వభౌమత్వం పట్ల గౌరవం మనకు సర్వోత్కృష్టమైనది. ఈ ప్రతిజ్ఞ కోసం మన సైనికులు, మన దేశం ఏ చేసేదీ లద్దాఖ్ లో యావత్ ప్రపంచం చూసింది.

## దక్షిణాసియా అభివృద్ధి

ప్రపంచ జనాభాలో పావు వంతు దక్షిణాసియాలో ఉంటుంది. సహకారం, భాగస్వామ్యం ద్వారా ఇంత భారీ జనాభాకు మనం చెప్పలేనంత అభివృద్ధికి, సుసంపన్నతకు అవకాశాలు సృష్టించగలం.

## సరిహద్దులలో మౌలిక సదుపాయాలు

మన సరిహద్దు, తీరప్రాంత మౌలిక సదుపాయాలు దేశ భద్రతలో కీలకపాత్ర పోషిస్తాయి. హిమాలయ పర్వత శిఖరాలైనా, హిందూ మహాసముద్రంలోని దీవులైనా ఈ రోజు దేశంలో మనం కనీవినీ ఎరుగనంత రోడ్డు మార్గాల విస్తరణ, ఇంటర్నెట్ అనుసంధానం చూస్తున్నాం.

## దీవుల అభివృద్ధి

మన దేశంలో 1300 కు పైగా దీవులున్నాయి. వాటి నైసర్గిక ప్రదేశం, దేశాభివృద్ధిలో ప్రాధాన్యం దృష్ట్యా కొన్ని ఎంపిక చేసిన దీవులలో కొత్త అభివృద్ధి పథకాల పనులు ప్రారంభించటానికి సిద్ధమవుతున్నాం. అండమాన్ నికోబార్ దీవుల తరువాత, రానున్న 1000 రోజుల్లో లక్ష దీవులు కూడా ఆప్టిక్ ఫైబర్ కేబుల్ ద్వారా అనుసంధానమవుతుంది.

## ఎన్.సి.సి విస్తరణ

దేశంలోని 173 సరిహద్దు, తీరప్రాంత జిల్లాల్లో ఎన్.సి.సి విస్తరణ జరిగేట్టు చూస్తాం. ఇందులో భాగంగా లక్ష మంది కొత్త కాడెట్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తారు. ఇందులోనూ మూడోవంతు మంది ఆడబిడ్డలుంటారు.

## ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్

మన విధానాలు, మన ప్రక్రియలు, మన ఉత్పత్తులు.. అన్నీ అత్యుత్తమంగా ఉండాలి. అత్యుత్తమంగా ఉండి తీరాలి. అప్పుడే మనం ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్ దార్శనికతను సాకారం చేసుకుంటాం.



**భారతదేశపు సరికొత్త శకాన్ని, పెరుగుతున్న ఆత్మ విశ్వాసాన్ని, స్వయం సమృద్ధ భారత్ శంఖారావాన్ని చూడగలుగుతున్నా.**

## సులభతర జీవనం

సులభతర జీవనంలో అతిపెద్ద లబ్ధిదారు మధ్యతరగతి మనిషే. చౌక ధరకే ఇంటర్నెట్ అందుబాటు మొదలు సరసమైన ధరకే విమాన టికెట్ దాకా, హైవేల నుంచి ఐ-వేల దాకా, అందుబాటు ధరలో ఇళ్ళు మొదలు పన్ను తగ్గింపు దాకా ఈ చర్యలన్నీ ఈ దేశపు మధ్యతరగతి మనిషిని శక్తిమంతం చేస్తాయి. ■

ప్రధాని ఎర్రకోట ప్రసంగం పూర్తిపాఠం కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

https://www.youtube.com/watch?v=3jqaSQB-Nnc



# పేదలకు సాధికారత

**దేశవ్యాప్తంగా ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ప్రయోజనం కోసం ప్రవేశపెట్టిన విప్లవాత్మక పథకం ప్రధానమంత్రి జన్ ధన్ యోజన. పేదల స్థితిగతులను మార్చేదిగా ప్రవేశపెట్టిన ఈ పథకం లబ్ధిదారుల సంఖ్య దేశవ్యాప్తంగా 40 కోట్ల మైలురాయిని దాటింది.**

ఉత్తరాఖండ్ లోని హల్ద్వాని జిల్లాకు చెందిన ఒక చిన్న గ్రామ నివాసి అయిన రమాదేవి బ్యాంకు ఖాతా కలిగి ఉండడం అనేది సమాజంలో సంపన్నులకే అందుబాటులో ఉన్న ప్రత్యేక హక్కు అనుకుంటూ ఉండేది. ముగ్గురు పిల్లల తల్లి అయిన రమాదేవి తన భర్తకు జనరల్ స్టోర్ లో సహాయం చేస్తూ ఉంటుంది. వారి కుటుంబానికి స్వల్ప విస్తీర్ణం గల భూమి ఉంది. ఆ భూమిలో ఆమె కొన్ని రకాల తృణధాన్యాలు, కూరగాయలు పండిస్తుంది. 2014 సంవత్సరంలో 'ప్రధానమంత్రి జన్ ధన్ యోజన' (పిఎంజెడివై) ప్రారంభించిన తర్వాత బ్యాంకు అధికారుల సలహాతో ఆమె ఒక జాతీయ బ్యాంకు శాఖలో ఖాతా తెరిచింది. ఆ బ్యాంకు ఖాతాకు గల ప్రయోజనాలేమిటి అన్న అంశంపై ఆమెకి ఎలాంటి అవగాహన లేదు.

ఈ రోజున ఆమె ఆ ఖాతాలో క్రమం తప్పకుండా నగదు జమ చేయడం, తీసుకోవడం వంటి లావాదేవీలు నిర్వహిస్తూ 'రూపే' డెబిట్ కార్డు కూడా ఉపయోగిస్తూ ఆనందమయమైన జీవితం అనుభవిస్తోంది. తన పిల్లల కోసం ఒక రికరింగ్ డిపాజిట్ ఖాతా తెరవాలని ఆమె యోచిస్తోంది. ఈ రోజు ఆమె తన గ్రామంలో ఇతరులకు కూడా జన్ ధన్ ఖాతాలు కలిగి ఉండడం వల్ల కలిగే లాభాలపై విద్యావంతులను చేస్తోంది. దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ పిఎంజెడివై వల్ల ప్రయోజనం పొందిన లక్షలాది మంది కథనాలు ఉన్నాయి.

> **పేదలు, వృద్ధులు, తల్లులు, సోదరీమణులు, దివ్యాంగ జనుల కోసం ప్రభుత్వం జన్ ధన్ ఖాతాల ద్వారా ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు సహాయంగా అందించింది.**

అందరికీ ఆర్థిక ప్రయోజనాలు అందుబాటులో ఉంచే జాతీయ ఆర్థిక



# పిఎంజెడివై కింద ప్రయోజనాలు

- బ్యాంకు సదుపాయాలు లేని వారికి బ్యాంకింగ్ సౌకర్యం
- పిఎంజెడివై ఖాతాల్లో కనీస నిల్వ ఉంచాలన్న నిర్బంధం ఏదీ లేదు
- పిఎంజెడివై ఖాతాల్లో డిపాజిట్లపై వడ్డీ పొందే అవకాశం
- పిఎంజెడివై ఖాతాదారులందరికీ రూపే డెబిట్ కార్డు
- పిఎంజెడివై కింద రూపే డెబిట్ కార్డు జారీ అయిన వారందరికీ రూ. లక్ష ప్రమాద బీమా కవరేజి (28-08-2018 తర్వాత తెరిచిన పిఎంజెడివై ఖాతాలన్నింటికీ రూ. 2 లక్షలకు పెంపు)
- 15-08.2014 నుంచి 31-01-2015 తెరిచిన పిఎంజెడివై ఖాతాల్లో తొలిసారిగా ఖాతాలు ప్రారంభించిన ఖాతాదారులందరికీ రూ. 30,000 జీవితబీమా కవరేజి
- ఖాతాదారులందరికీ రూ. 10,000 ఓవర్ డ్రాఫ్ట్ సదుపాయం
- ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పిఎంజెజెబివై), ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పిఎంఎస్ బివై), అటల్ పెన్షన్ యోజన (ఎపివై); సూక్ష్మ పరిశ్రమల అభివృద్ధి, రీఫైనాన్స్ ఏజెన్సీ బ్యాంకు (ముద్రా) స్కీమ్ ల కింద అందుకునే ప్రయోజనాలన్నీ పిఎంజెడివై ఖాతాలన్నింటిలోనూ ప్రత్యక్ష నగదు బదిలీ (డిబిటి) రూపంలో జమ చేసే అర్హత.

**దేశంలోని ఆర్థిక వనరులను పేద ప్రజల సంక్షేమానికి వినియోగించాలి. ఇప్పటినుంచీ ఆ మార్పు ప్రారంభం అవుతుంది.**

**- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**



ఫైనాన్షియల్ ఇంక్లూజన్ పథకంలో భాగంగా ప్రారంభంలో 4 సంవత్సరాల కాలపరిమితి గల (రెండు దశల్లో) పిఎంజెడివై ని 2014 ఆగస్టు 28వ తేదీన ప్రారంభించారు. ఈ పథకం ద్వారా ప్రతీ ఒక్క కుటుంబానికి కనీసం ఒక బేసిక్ బ్యాంకు ఖాతాతో సార్వత్రిక బ్యాంకింగ్ సదుపాయాలు అందుబాటులో ఉండడంతో పాటు, ఆర్థిక అక్షరాస్యత, నగదు జమ, బీమా, పింఛను ప్రయోజనాలు అందుబాటులోకి వచ్చాయి.

సామాజిక భద్రతా పథకాలు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పిఎంజెజెబివై), ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పిఎంఎస్ బివై), అటల్ పెన్షన్ యోజన (ఎపివై); ప్రధానమంత్రి ముద్రా యోజన (పిఎంఎంవై) లకు ఇది ఒక వేదికను కల్పించింది.

1969 లోనే బ్యాంకుల జాతీయీకరణ జరిగినప్పటికీ దేశంలోని 40 కోట్ల మంది బ్యాంకు ఖాతాలు, వాటి వల్ల లభించే ఎలాంటి ప్రయోజనాలు పొందలేని స్థితిలో ఉన్నందు వల్లనే ఈ పథకాన్ని పేదల జీవితాలు మార్చే ఒక

# విజయ గాథలు

## రెండు రెట్లు ఆదాయం

మందురైకి చెందిన నబీసా బేగంకు జీవితం అంతా ఒడిదుడుకులే. ఎలాంటి ఆర్థిక ప్రణాళిక లేక వచ్చిన సొమ్మంతా అనవసర వ్యయాలకు ఖర్చయిపోతూ ఉండేది. ఇళ్లలో పనులు చేసుకుంటూ జీవితం వెళ్లబుచ్చే ఆమెకు, కాంట్రాక్టు కూలీగా పని చేసే ఆమె భర్తకు ఇద్దరు పిల్లలను చదివించుకుంటూ కుటుంబాన్ని నిర్వహించుకోవడం చాలా కష్టంగా ఉండేది. తొలి బ్యాంకు ఖాతా అయిన పిఎంజెడివై ఖాతాతో ఆమెకి కొత్త జీవితం లభించింది. నిరంతర ఆర్థిక లావాదేవీలు, క్రమం తప్పని పొదుపుతో ఈ రోజు ఆమె బ్యాంకింగ్ అలవాటు మెరుగు పరచుకుంది. ఈ రోజు ఆమె బ్యాంకు ఖాతాలో ఐదంకెల స్థాయిలో నగదు నిల్వ ఉంది. ఈ పొదుపు సొమ్ముతో ఆమె పూలు విక్రయించే వ్యాపారం ప్రారంభించింది. ఉదయం వేళ ఇళ్ళలో పనులు చేసుకుంటూ సాయంత్రం వేళల్లో పూలు విక్రయించడం ద్వారా ఆమె రెండు మార్గాల్లో ఆదాయం పొందుతోంది. ఈ ఖాతా ద్వారా అందుబాటులో ఉన్న 'ఒడి' సదుపాయం ఉపయోగించుకుని తన వ్యాపారాన్ని విస్తరించుకోవాలని ఆమె నిర్ణయించుకుంది.



# ప్రధానమంత్రి జన్-ధన్ యోజన

### 12/08/2020 నాటికి లబ్ధిదారుల సంఖ్య

(అన్ని అంకెలు కోట్లలోనే)

| బ్యాంకు పేరు/రంగం | గ్రామీణ/ సెమీ అర్బన్ సెంటర్లలోని బ్యాంకు శాఖల్లో లబ్ధిదారుల సంఖ్య | అర్బన్ మెట్రో సెంటర్లలోని బ్యాంకు శాఖల్లో లబ్ధిదారుల సంఖ్య | గ్రామీణ-పట్టణ ప్రాంతాల్లో మహిళా లబ్ధిదారుల సంఖ్య | మొత్తం లబ్ధిదారుల సంఖ్య | అకౌంట్లలో డిపాజిట్ (కోట్లలో) | లబ్ధిదారులకు జారీ చేసిన రుపే డెబిట్ కార్డుల సంఖ్య |
|---|---|---|---|---|---|---|
| ప్రభుత్వ రంగ బ్యాంకులు | 18.77 | 13.19 | 17.48 | 31.96 | 101418.84 | 25.41 |
| ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు | 6.17 | 0.90 | 4.08 | 7.07 | 25693.89 | 3.16 |
| ప్రైవేటు రంగ బ్యాంకులు | 0.70 | 0.56 | 0.68 | 1.26 | 4016.30 | 1.15 |
| మొత్తం | 25.63 | 14.66 | 22.23 | 40.29 | 131129.02 | 29.72 |

డిస్ క్లెయిమర్ : వివిధ బ్యాంకులు అందించిన గణాంకాల ఆధారంగా రూపొందించిన సమాచారం

శక్తిగా అభివర్ధించడం సముచితం అవుతుంది.


పిఎంజెడివై ఆ పరిస్థితిని పూర్తిగా మార్చేసింది. ఈ పథకం ప్రారంభం కావడానికి ముందు ఇన్ని సంవత్సరాలుగా వారందరికీ ఈ ప్రయోజనాలు లభించేవి కావు. తాజా గణాంకాల ప్రకారం ఇప్పటివరకు పిఎంజెడివై లబ్ధిదారులు 40.14 కోట్ల మంది ఖాతాల్లోను రూ. 1,29,756.95 కోట్ల నగదు ప్రయోజనాలు జమ అయ్యాయి.


కోవిడ్-19 ప్రపంచ మహమ్మారితో దేశం యావత్తు పోరాటం చేస్తున్న సమయంలో ప్రభుత్వం పేదలు, వృద్ధులు, తల్లులు, సోదరీమణులు, దివ్యాంగ జనుల్లో ఒక్కొక్కరికి రూ.1000 వంతున ఆర్థిక సహాయం అందించడం ఇందుకు తార్కాణం.

జన్ ధన్, ఆధార్, మొబైల్ (జామ్) అనుసంధానతకు ప్రధాన మంత్రి దృష్టి కేంద్రీకరించడం కూడా ఆశించిన ఫలితాలు లభించాయి. ■

# ప్రత్యక్ష ప్రయోజనాల బదిలీ :

జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ




*This years figures are incomplete as only few months have elapsed

## మొత్తం ప్రత్యక్ష నగదు బదిలీ

మొత్తం ప్రత్యక్ష నగదు బదిలీ
(ఆర్థిక సంవత్సరం 2020-21)
రూ. 83,840 కోట్లు



More details

మొత్తం బదిలీలు
(ఆర్థిక సంవత్సరం 2020-21)
రూ.89 కోట్లు



More details

మొత్తం పథకాలు
387

మంత్రిత్వ శాఖలు
52



More details

అందుకున్న అంచనా ప్రయోజనాలు
రూ.1,70,377 కోట్లు




More details

ప్రభుత్వం పేదలకు పంపించే ప్రతీ ఒక్క రూపాయిలోనూ 15 పైసలు మాత్రమే వారికి చేరుతున్నదని ఒక మాజీ ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. కానీ, ఈ రోజు ఎలాంటి కోత లేకుండా నూరు శాతం ప్రభుత్వ సహాయం వారికే అందుతోంది. డిబిటి మధ్యదళారీలు, బ్రోకర్లకు కళ్లెం వేయడమే కాకుండా అవినీతికి కూడా అడ్డుకట్ట వేసింది. 2014 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు పేదల బ్యాంకు ఖాతాల్లో మొత్తం రూ. 8 లక్షల కోట్లు డిపాజిట్ అయింది. ప్రస్తుతం 52 మంత్రిత్వ శాఖలకు చెందిన 386 పథకాలు డిబిటి సదుపాయాన్ని ఉపయోగిస్తున్నాయి.

డిబిటి సహాయంతో ప్రభుత్వం 2019 వరకు రూ. 1,77,377 కోట్లు ఆదా చేయగలిగింది. కరోనా కష్టకాలంలో మహిళల జన్ ధన్ ఖాతాలు ఒక్కో దానిలోనూ ప్రభుత్వం మూడు వాయిదాల్లో రూ. 500 వంతున జమ చేసింది. డిబిటి కింద చెల్లింపులు 2014-15లో రూ. 46,294 కోట్ల స్థాయి నుంచి 2015-16 నాటికి రూ. 61,942 కోట్లకు పెరగడానికి జామ్ (జన్ ధన్, ఆధార్, మొబైల్) ఉపయోగపడింది. ఇది 2017-18 నాటికి రూ. 1.90 లక్షల కోట్లు, 2018-19 నాటికి రూ. 3.29 లక్షల కోట్లకు పెరిగింది. ■

# జౌళి రంగం : లక్షలాది మంది కల[ల] నేత



చేనేతకారుల యాజమాన్య హక్కుల పరిరక్షణకు టెక్స్ టైల్ మంత్రిత్వ శాఖ ఒక యాప్ ప్రారంభించడం, కరోనా మహమ్మారి సమయంలో రికార్డు స్థాయిలో మాస్కులు ఉత్పత్తి చేయడం కోసం కెవిఐసి ఎందరో హస్తకళాకారులకు ఉపాధి అందించడం వంటి చర్యల ద్వారా టెక్స్ టైల్ రంగం వృద్ధి గాథ కొనసాగుతోంది.

ఇప్పుడు చేనేత ఉత్పత్తుల అధీకరణకు సంఘటిత గుర్తింపుగా హ్యాండ్లూమ్ మార్క్ ఉంది. చేనేత ఉత్పత్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిగా డిజిటైజ్ చేయడానికి టెక్స్ టైల్ మంత్రిత్వ శాఖ వెబ్ పోర్టల్ అనుసంధానిత మొబైల్ యాప్ అభివృద్ధి చేసింది. దేశంలోని నలుమూలల్లో ఉన్న చేనేతకారులు తమ ఇళ్లలో కూచుని మొబైల్ పై ఒక బటన్ ప్రెస్ చేయడం ద్వారా హ్యాండ్లూమ్ మార్క్ రిజిస్ట్రేషన్ కు దరఖాస్తు చేసుకోవచ్చు. అత్యంత ప్రత్యేకమైన, డైనమిక్ క్యుఆర్ కోడ్ ప్రతి ఉత్పత్తిపై ముద్రించడం ద్వారా చేనేత ఉత్పత్తుల నిజాయితీని, అవి ఒరిజినల్ అనే విషయాన్ని ధ్రువీకరించేందుకు ఈ యాప్ సహాయపడుతుంది.

2020 ఆగస్టు 7వ తేదీ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కేంద్ర టెక్స్ టైల్స్, మహిళా, శిశు అభివృద్ధి శాఖల మంత్రి స్మృతి ఇరానీ హ్యాండ్లూమ్ మార్క్ స్కీమ్ (హెచ్ఎల్ఎం) కోసం మొబైల్ యాప్, దానితో అనుసంధానమైన వెబ్ సైట్ ప్రారంభించారు. ముంబైకి చెందిన టెక్స్ టైల్ కమిటీ తయారు చేసిన ఈ హ్యాండ్లూమ్ మార్క్ దేశంలోని అన్ని ప్రాంతాల్లోని చేనేత ఉత్పత్తుల తయారీదారులు తమ ఉత్పత్తులను అధీకృతం చేసుకోగలుగుతారని స్మృతి ఇరానీ అన్నారు.

చేనేతకారులు వివిధ చేనేత స్కీమ్ ల కింద అమలులో ఉన్న బ్లాక్ స్థాయి క్లస్టర్లు, హ్యాండ్లూమ్ మార్కెటింగ్ సహాయం, అవార్డులు పొందడానికి ఆమె "మై హ్యాండ్లూమ్" పోర్టల్ ను కూడా ఆవిష్కరించారు. తొలి జాతీయ హ్యాండ్లూమ్ దినోత్సవం సందర్భంగా 2015లో "ఇండియా హ్యాండ్లూమ్" బ్రాండ్ ను ప్రారంభించినందుకు ఆమె ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కి ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటివరకు 180కి పైగా విభాగాలకు చెందిన 1590 ఉత్పత్తులు ఈ



# ఖాదీ కళాకారులను సాధికారం చేస్తున్న కెవిఐసి

కోవిడ్-19 మహమ్మారి దేశాన్ని తీవ్రంగా దెబ్బతీసిన తరుణంలో కూడా టెక్స్ టైల్ రంగంలో చేనేత విజయగాథలు నమోదవుతున్నాయి. ఖాదీ కళాకారుల సాధికారతకు మాస్కుల తయారీని ఒక సాధనంగా మార్చాలని ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ (కెవిఐసి) చొరవ తీసుకుంది.

దేశవ్యాప్తంగా 9 లక్షల ఫేస్ మాస్కులు పంపిణీ చేయడంతో పాటు తమ ఔట్ లెట్ల ద్వారా ఆన్ లైన్ లో మాస్కుల విక్రయాన్ని కూడా కెవిఐసి చేపట్టింది. ఆన్ లైన్ అమ్మకాలు సహా మొత్తం 11 లక్షల ఫేస్ మాస్కులు విక్రయించినట్టు కెవిఐసి గణాంకాలు తెలుపుతున్నాయి. దేశవ్యాప్తంగా పంపిణీ చేసిన మాస్కులకు ఈ విక్రయ గణాంకాలు అదనం. అధికంగా మహిళలే భాగస్వాములుగా ఉన్న చేనేత కళాకారులకు మాస్కులు కుట్టే బాధ్యతను అప్పగించి ఒక్కో మాస్కుకు రూ. 3 చెల్లించింది. ఆ రకంగా మాస్కుల తయారీ కళాకారులకు రూ. 30 లక్షలకు పైగా చెల్లింపులు చేసింది.



కెవిఐసి ఇటీవల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నుంచి 1.61 లక్షల ఫేస్ మాస్కుల సరఫరాకు ఆర్డర్ పొందింది. ఇది 20 వేల మీటర్ల ఖాదీ వస్త్రం తయారీకి, 9 వేల పని దినాల కల్పనకు సహాయకారిగా ఉంటుంది.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నుంచి అందిన ఈ ఆర్డర్ ను కెవిఐసి చైర్మన్ వినయ్ కుమార్ సక్సేనా స్వాగతిస్తూ భారీ పరిమాణంలో ఖాదీ ఫేస్ మాస్కులకు గల డిమాండు "ఆత్మనిర్భర్ భారత్" బాటలో ఒక పెద్ద అడుగు అని అభివర్ణించారు. "మన ఖాదీ కళాకారులు మరింత అధికంగా నూలు, వస్త్రం ఉత్పత్తి చేసేందుకు ఇది సహాయకారి అవుతుంది. కష్టకాలంలో వారికి మరింత ఆదాయాలను ఇది జోడిస్తుంది" అని సక్సేనా అన్నారు.

బ్రాండ్ కింద రిజిస్టర్ అయ్యాయని ఆమె చెప్పారు.

కేవలం ఒకే ఒక్క 'సైన్ ఇన్' తో ఈ పోర్టల్ అన్ని చేనేత పథకాలకు వన్ స్టాప్ షాప్ గా ఉంటుంది. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం కింద దరఖాస్తులపై వాస్తవిక సమాచారాన్ని ఎప్పటికప్పుడు తాజాగా అందుబాటులో ఉంచడంతో పాటు సంపూర్ణ పారదర్శకత కలిగి ఉంటుంది. అలాగే ముద్రా రుణాలు, చేనేతకారుల బీమా, మగ్గాలకు నూలు, ఇతర విడిభాగాల సరఫరా, శిక్షణ వసతులు వంటి సమాచారం అంతా అందుబాటులో ఉంచుతుంది. వివిధ మేళాలు, ఢిల్లీ హాట్స్ లో పారదర్శకమైన విధానంలో స్టాల్స్ కేటాయింపు ఉండేలా చేసేందుకు ఆన్ లైన్ లాటరీ విధానం కూడా ఉంది. ఈ పోర్టల్ ఇ-ఆఫీస్, డిబిటి పోర్టల్ రెండింటితోనూ అనుసంధానమై ఉంటుంది.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కూడా 'మన్ కీ బాత్' ఎపిసోడ్ ఒక దానిలో ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా పాటించడం గురించి మాట్లాడారు. "భారత చేనేత, మన హస్తకళలు వందలాది సంవత్సరాల ఘన చరిత్రకు చిహ్నాలు. వీలైనంత వరకు భారతదేశంలో తయారైన చేనేతనే ధరించడం, వీలైనంత ఎక్కువ మందితో చేనేత గురించి చర్చించడం మనందరి బాధ్యత కావాలి" అని ఆయన పిలుపునిచ్చారు. చేనేతకారులు, పనివారు.. ప్రత్యేకించి స్వతంత్రంగా పని చేసుకుంటున్న వారు లేదా స్వయం సహాయక బృందాల్లో భాగంగా పని చేస్తున్న వారు అందరికీ వివిధ చేనేత పథకాల ప్రయోజనాలు అందేలా చూడడం లక్ష్యంగా దేశవ్యాప్తంగా ఒక ఉత్తేజిత శక్తిగా చేనేత ఉత్పత్తిదారుల కంపెనీలు ఏర్పాటయ్యేందుకు టెక్స్ టైల్ మంత్రిత్వ శాఖ తగు సహాయం అందిస్తోంది. ■



# కోవిడ్-19ని అరికట్టడానికి వ్యాధి సంక్రమించిన తీరును గుర్తించడం, పరీక్షలు, చికిత్స

దేశంలోని మొత్తం యాక్టివ్ కేసుల్లో 80 శాతం ఉన్న10 రాష్ట్రాల్లో ఈ మహమ్మారిపై మొక్కవోని దీక్షతో పోరాటం చేయడం తప్ప మార్గాంతరం లేదు.

ఏ మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించినా ఇంతవరకు సాధించిన ప్రయోజనం అంతా నిర్వీర్యం అయిపోతుందని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రజలకు ఇచ్చిన పిలుపుతో కోవిడ్-19ని సమర్థవంతంగా అదుపు చేయడంలో భారత్ విజయవంతంగానే నిలిచింది. వ్యాధి సోకిన వ్యక్తిని గుర్తించి 72 గంటలలోగా పరీక్షలు నిర్వహించడం ఒక్కటే కోవిడ్-19పై పోరాటంలో భాగంగా ప్రస్తుతం 1.95 శాతంగా ఉన్న మరణాల రేటును 1 శాతం కన్నా దిగువకు తీసుకురావడానికి కొత్త మంత్రం.

కోవిడ్-19 మహమ్మారిని సమర్థవంతంగా కట్టడి చేయడానికి, ముందస్తుగానే అవసరమైన ప్రణాళిక రూపకల్పనకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2020 ఆగస్టు 11వ తేదీన 10 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అధికార ప్రతినిధులతో సంభాషించారు. ప్రస్తుతం 9 లక్షలుగా ఉన్న సగటు రోజువారీ పరీక్షల సామర్థ్యాన్ని రోజుకి 10 లక్షల స్థాయికి చేర్చడానికి ప్రయత్నిస్తున్నారు. 2020 ఆగస్టు 13వ తేదీ నాటికి దేశంలో రికవరీ రేటు 74 శాతం ఉంది. కోవిడ్-19 వ్యాధి సోకి కోలుకున్న రోగుల సంఖ్య 20.96 లక్షలకు చేరడమే కాకుండా వ్యాధి సోకి ఇప్పటికీ చికిత్స పొందుతున్న వ్యక్తుల యాక్టివ్ కేసులతో (6,86,395) పోల్చితే కోలుకున్న వారి సంఖ్య 14 లక్షలు పైబడి ఉండడమే దేశం సరైన బాటలోనే పయనిస్తున్నదనేందుకు నిదర్శనం.

ముఖ్యమంత్రులతో ప్రధానమంత్రి సమావేశంలోని కొన్ని ప్రధానాంశాలు...:

### టీమ్ ఇండియా టీమ్ వర్క్

టీమ్ ఇండియాలో ప్రతీ ఒక్కరూ అత్యంత ఉత్కృష్టమైన సహకారం, టీమ్ వర్క్ ప్రదర్శించడం ప్రశంసనీయం. ఆస్పత్రులు, ఆరోగ్య సంరక్షణ సిబ్బంది ఎన్నో సవాళ్లు, ఒత్తిడులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం యాక్టివ్ కేసుల్లో 80 శాతం 10 రాష్ట్రాల్లోనే ఉన్నాయి. అవి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, పంజాబ్, బీహార్, గుజరాత్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్. ఈ రాష్ట్రాల్లో వైరస్ ను ఓడించినట్టయితే కోవిడ్-19పై పోరాటంలో దేశం విజయం సాధించినట్టే.


### టెస్టుల సంఖ్య పెంపు; మరణాల రేటు తగ్గింపు

దేశంలో రోజువారీ పరీక్షల సంఖ్య 8.5 లక్షలకు చేరడమే కాకుండా అవి రోజురోజుకీ నిరంతరాయంగా పెరుగుతూ వ్యాధి

# కోలుకున్న రోగులు 21 లక్షలు

## కరోనాపై భారత్ పోరాటం

2020 ఆగస్టు 20 నాటి సమాచారం




మొత్తం లాబ్ లు

**1494**

| 977 ప్రభుత్వం. | 517 ప్రయివేటు |
|---|---|

మొత్తం పరీక్షలు

**3.25**

కోట్లు

సగటు పరీక్షలు రోజుకి 9 లక్షలు

**686395** మొత్తం యాక్టివ్ కేసులు

**2096664** మొత్తం రికవరీ

**74%** రికవరీ రేటు లాక్ డౌన్ 1 సమయంలో 11 శాతం

**90.02%** కేంద్ర జోక్యం అనంతరం ఢిల్లీలో రికవరీ రేటు, దేశంలోనే అత్యధికం

**1.89%** దేశంలో మరణాల రేటు


### ప్రపంచ దేశాల గణాంకాలతో పోలిక

కరోనా కేసుల విషయంలో ప్రపంచంలోని ఇతర దేశాల కన్నా భారత్ మెరుగైన స్థాయిలో ఉంది.

| | పాజిటివ్ | యాక్టివ్ | మరణాలు |
|---|---|---|---|
| ప్రపంచం | 2869 | 831 | 100.8 |
| యూరప్ | 4362 | 1472 | 274 |
| అమెరికా | 17079 | 7460 | 529 |
| రష్యా | 6423 | 1172 | 110 |
| బ్రెజిల్ | 16036 | 3512 | 517 |
| ఇండియా | 2017 | 493 | 38 |

10 లక్షల జనాభాలో కేసుల సంఖ్య

### మొత్తం కేసుల్లో నాలుగో వంతు (25%) కన్నా తక్కువ యాక్టివ్ కేసులు




గ్రస్తులను సత్వరం గుర్తించి వ్యాధిని సమర్థవంతంగా కట్టడి చేసేందుకు సహాయకారి అవుతున్నాయి. సగటు మరణాల రేటు కూడా నిరంతరాయంగా తగ్గుతూ ప్రపంచంలోనే ఇంచుమించుగా అతి తక్కువ స్థాయిలో ఉన్న దేశంగా నిలిచింది. యాక్టివ్ కేసుల శాతం తగ్గుతూ రికవరీ రేటు పెరుగుతోంది. మరణాల సంఖ్యను 1 శాతం కన్నా తక్కువ స్థాయికి త్వరలోనే తీసుకురాగలుగుతాం.

### కొన్ని రాష్ట్రాల్లో పరీక్షల సామర్థ్యం పెంచడం తప్పనిసరి

బీహార్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, తెలంగాణ రాష్ట్రాల్లో సత్వరం పరీక్షలు మరింతగా పెంచాల్సిన అవసరం ఉంది. కట్టడి, కాంటాక్టుల గుర్తింపు, నిఘా ఈ పోరాటంలో అత్యంత సమర్థవంతమైన సాధనాలు. ప్రజలు కూడా చైతన్యవంతులై అధికారుల చర్యలకు సహకరిస్తున్నారు. దాని ఫలితంగానే దేశంలో హోమ్ క్వారంటైన్ విజయవంతంగా ఉపయోగించడం సాధ్యపడింది.

### ట్రేసింగ్ లో ఆరోగ్య సేతు కీలకం

అనుమానిత కేసులను తొలి 72 గంటల్లోనే గుర్తించి వైరస్ వ్యాప్తిని సమర్థవంతంగా తగ్గించడంలో ఆరోగ్యసేతు ఉపయోగం కీలకం. వ్యాధి సోకిన వ్యక్తితో కాంటాక్టు గల వారిని 72 గంటల్లో గుర్తించి పరీక్షలు నిర్వహించడం తప్పనిసరి. దీన్ని ఒక మంత్రంగా ఆచరించాలి. ఈ తరహాలోనే తరచు చేతులు కడుక్కోవడం, రెండు గజాల దూరం పాటించడం, మాస్కులు ధరించడం కూడా తప్పనిసరిగా ఆచరించాల్సిన మంత్రాలు.

### హోం మంత్రి విజయవంతమైన వ్యూహం

ఢిల్లీ, చుట్టుపక్కల రాష్ట్రాల్లో కోవిడ్ కట్టడికి ఉమ్మడి కృషి కోసం ఒక పటిష్ఠమైన ప్రణాళికతో కూడిన కేంద్ర హోం మంత్రి వ్యూహం విజయవంతం అయింది. కట్టడి జోన్ల వర్గీకరణ, స్క్రీనింగ్ పై ఫోకస్, ప్రత్యేకించి అధిక రిస్క్ కేసులను గుర్తించడం ఈ వ్యూహంలో కీలక స్తంభాలు. ప్రతీ ఒక్కరూ ఈ చర్యల ఫలితాలను వీక్షించవచ్చు. ఆస్పత్రుల నిర్వహణ మెరుగుపరచడం, ఐసియు పడకల సంఖ్య పెంచడం వంటి చర్యలు ఎంతో ఉపయోగకరమైనవిగా నిరూపించుకున్నాయి.■




# స్వయం సమృద్ధి దిశగా ముందడుగు

రక్షణ మంత్రిత్వ శాఖ దేశీయ పరిశ్రమలకు రాబోయే ఐదు నుంచి ఏడు సంవత్సరాల కాలపరిమితిలో రూ. 4 లక్షల కోట్ల విలువ గల కాంట్రాక్టులు ఇవ్వగలదని అంచనా.

స్వయంసమృద్ధ భారత్ కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన సుస్పష్టమైన పిలుపును పురస్కరించుకుని రక్షణ మంత్రిత్వ శాఖ (ఎంఓడి) విదేశీ దిగుమతులపై నిషేధం విధించదగిన 101 వస్తువులను గుర్తించింది. ఆయా వస్తువులకు నిర్దేశించిన కాలపరిమితి తర్వాత నిషేధం అమలులోకి వస్తుంది.

## దేశీయతకు ప్రాధాన్యం

- వైమానిక దళానికి 106 బేసిక్ శిక్షణ విమానాలు సహా మొత్తం రూ. 8722.38 కోట్ల విలువ గల రక్షణ పరికరాల సమీకరణకు రక్షణ కొనుగోళ్ల మండలి 2020 ఆగస్టు 11న ఆమోదం తెలిపింది.
- త్రివిధ రక్షణ దళాలు 2015 ఏప్రిల్ నుంచి 2020 ఆగస్టు మధ్య కాలంలో 260 స్కీమ్ ల కింద రూ. 3.5 లక్షల అంచనా వ్యయంతో కాంట్రాక్టులు జారీ చేశాయి.
- రాబోయే ఐదు నుంచి ఏడు సంవత్సరాల కాల వ్యవధిలో దేశీయ పరిశ్రమలకు రూ. 4 కోట్ల విలువ గల కాంట్రాక్టులు జారీ చేయగలవని అంచనా.
- ఈ పరికరాల్లో సైన్యం, వైమానిక దళం నుంచి రూ. 1.30 లక్షల కోట్ల వంతున, నౌకాదళం నుంచి రూ. 1.40 లక్షల కోట్ల విలువ గల ఆర్డర్లుంటాయని అంచనా.

## పరికరాల నుంచి పెద్ద శతఘ్నుల వరకు..

- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శతఘ్నులు, దాడిలో ఉపయోగించే రైఫిళ్లు, కోర్వెట్ లు, సోనార్ సిస్టమ్స్, రవాణా విమానాలు, తేలిక రకం యుద్ధ హెలికాప్టర్లు, రాడార్లు, ఇతర వస్తువులు వీటిలో ఉంటాయి.
- 2021 డిసెంబర్ నుంచి దిగుమతి నిషేధం అమలులోకి వచ్చే విధంగా సాయుధ పోరాట వాహనాలు కూడా రక్షణ ఆర్డర్లలో ఉంటాయి. వాటిలో రూ. 5,000 కోట్ల అంచనా వ్యయంతో కూడిన 200 వాహనాలకు సైన్యం ఆర్డర్లు ఇవ్వవచ్చు.
- 2021 డిసెంబర్ నుంచి దిగుమతి నిషేధం అమలులోకి వచ్చే విధంగా నౌకాదళం రూ. 42,000 కోట్ల విలువ గల ఆరు కాంట్రాక్టులు జారీ చేయవచ్చునని భావిస్తున్నారు.
- 2020 డిసెంబర్ నుంచి దిగుమతి నిషేధం అమలులోకి వచ్చే విధంగా వైమానిక దళం తేలికరకం ఎంకె 1ఎ యుద్ధ విమానాలకు ఆర్డర్ ఇవ్వాలని నిర్ణయించింది. వాటిలో 123 విమానాల అంచనా వ్యయం రూ. 85,000 కోట్లు.

## క్రమంగా మార్పు

2020 నుంచి 2024 మధ్య కాలంలో దిగుమతులపై నిషేధాన్ని ప్రగతిశీలంగా అమలుచేయాలని నిర్ణయించారు. వ్యాపార నిర్వహణ సరళీకరణ దిశగా ఎంఓడి పలు చర్యలను అమలుపరుస్తోంది. ■




# లక్షలాది ఉద్యోగార్థులకు సహాయకారిగా ఎన్ఆర్ఎ

## ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలతో ప్రజలకు సహాయకారిగా ఉండేందుకు నిర్ణీత కీలక రంగాల్లో ఉపాధి, వ్యవసాయం, విద్యుత్, రవాణా, ఎంఎస్ఎంఇ లు ఉన్నాయి.

**నిర్ణయం** : ఉద్యోగాలకు ఉమ్మడి అర్హత పరీక్ష నిర్వహణ కోసం జాతీయ నియామకాల ఏజెన్సీ (ఎన్ఆర్ఎ) ఏర్పాటుకు అనుమతించింది.

**ప్రయోజనం** : ఉమ్మడి అర్హత పరీక్ష నిర్వహించడం వల్ల ఈ అభ్యర్థులు ఒకే సారి పరీక్షకు హాజరై ఉన్నత స్థాయి పరీక్షల కోసం వీటిలో ఏదో ఒకటి లేదా అన్ని నియామక ఏజెన్సీలకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**నిర్ణయం** : చక్కెరకు న్యాయబద్ధమైన, గిట్టుబాటు ధర (ఎఫ్ ఆర్ పి) 10% రికవరీ రేటుతో క్వింటాలుకు రూ. 285కి పెంచడానికి ఆమోదించింది.

**ప్రయోజనం** : 1 కోటి మంది రైతులు, వారి కుటుంబాలకు ఈ నిర్ణయం వల్ల ప్రయోజనం కలుగుతుంది. కష్టించి పాటుపడే స్వభావం గల దేశంలోని వ్యవసాయదారుల నైతిక బలాన్ని పెంపొందించే చర్య ఇది.

**నిర్ణయం** : ఉజ్వల డిస్కమ్ అష్యూరెన్స్ యోజన (ఉదయ్) స్కీమ్ కింద విద్యుత్ పంపిణీ కంపెనీలకు (డిస్కమ్) గత ఏడాది ఆదాయాల్లో 25% పరిమితికి పైబడి వర్కింగ్ క్యాపిటల్ రుణాలందించేందుకు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పిఎఫ్ సి), గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ (ఆర్ఇసి) రెండింటికీ ఏకకాల చర్యగా నిబంధన సడలింపు.

**ప్రయోజనం** : దీని వల్ల విద్యుత్ రంగానికి నిధుల లభ్యత ఏర్పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు డిస్కమ్ లకు చెల్లింపులు చేసే హామీ ఏర్పడుతుంది.

SCAN QR CODE FOR CABINET BRIEFING


**నిర్ణయం** : ఎయిర్ పోర్ట్స్ అథారటీ ఆఫ్ ఇండియాకు (ఎఎఐ) చెందిన జైపూర్, గువాహటి, తిరువనంతపురం విమానాశ్రయాల కార్యకలాపాలు, నిర్వహణ, అభివృద్ధిని ప్రభుత్వ ప్రవేటు భాగస్వామ్య (పిపిపి) విధానంలో అప్పగింతకు నిర్ణయించారు.

**ప్రయోజనం** : పిపిపి విధానం కింద చేసిన ప్రయోగాలు ప్రపంచ శ్రేణి విమానాశ్రయాల ఏర్పాటుకు, విమానాశ్రయాల్లో ప్రయాణికుల సేవల సమర్థత, నాణ్యత పెంపునకు సహాయకారిగా నిలిచాయి.

**నిర్ణయం** : ఎంఎస్ఎంఇ లకు నిధులు పెంచడం లక్ష్యంగా వస్తువులు సరఫరా చేసిన రోజు నుంచి 90 రోజులకు పైబడి స్తంభించిపోయిన చెల్లింపుల విడుదల లక్ష్యంతో కేవలం ఎంపిక చేసిన ఎన్.బి.ఎఫ్.సి లే కాకుండా ట్రేడ్ రిసీవబుల్ (వాణిజ్యపరంగా అందనున్న నిధులు) డిస్కౌంటింగ్ విధానం కింద అన్నీ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్.బి.ఎఫ్.సి) భాగస్వాములయ్యేందుకు అనుమతించాలని కేబినెట్ నిర్ణయించింది.

**ప్రయోజనం** : సంస్కరణలు, పారదర్శకత సాధించేందుకు ప్రభుత్వ కట్టుబాటును ఈ నిర్ణయం ప్రతిబింబిస్తుంది. ఈ నిర్ణయం ఎంఎస్ఎంఇ రంగంలో పోటీని పెంచి నగదు ప్రవాహానికి హామీ ఇస్తుంది.■

# స్వయం సమృద్ధ భారత్ కథలు



## లద్దాఖ్ కు చెందిన యువ విజేత

చేనేత రంగంలో యువ పారిశ్రామికవేత్త అయిన కుంజెస్ అంగ్మో యువత ఆశలను నిజాలుగా మార్చడం ద్వారా స్వయంసమృద్ధ భారత్ నమూనాగా మారింది. విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న తర్వాత లద్దాఖ్ లోనే ఉండిపోయి లద్దాఖ్ సాంప్రదాయానికి కొత్త గుర్తింపు తీసుకురావడం కోసం కృషి చేస్తోంది. ప్రధానమంత్రి ఉపాధి హామీ పథకం ఆమె కలలు వాస్తవంగా మార్చడంలో కీలక పాత్ర పోషించింది. “మూడు సంవత్సరాల క్రితం నేను ఏదైనా చేయాలని భావించినప్పుడు పిఎంజిఇపి ద్వారా ఈ వ్యాపారానికి రుణం పొందే అవకాశం ఉన్నట్టు తెలిసింది” అని ఆమె అన్నారు.



## మహిళ జీవితానికి ధూప సుగంధం

ప్రతీ ఒక్క భారతీయుని జీవితంలోనూ ధూపానికి ప్రత్యేక పాత్ర ఉంది, కానీ ఆ ధూపం రాంచికి చెందిన మహిళల జీవితాన్నే మార్చింది. స్వయం సహాయక బృందానికి చెందిన 30-40 మంది మహిళలు ధూప్ తయారుచేసి టోకు మార్కెట్ లో విక్రయించే వారు. స్థానిక జాతరల్లో అప్పుడప్పుడూ వారు స్టాల్ కూడా పెడుతూ ఉండే వారు. ఈ పని చేసి తాము సంపాదించిన రూ. 5,000 నుంచి రూ. 10,000 తమను ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడడమే కాకుండా ఖాళీ సమయం ఉత్పాదకమైన పనికి ఉపయోగించుకునే అవకాశం కూడా కలిగించిందని వారు చెప్పారు.



## బొమ్మల తయారీ ద్వారా విజయం

ఏదైనా చేయాలనే సంకల్పం ఉంటే విజయం సాధించగలమని హిమాచల్ ప్రదేశ్ లోని హమీర్ పూర్ జిల్లాకు చెందిన గవర్దు పంచాయతీ నివాసి పంకజ్ కుమార్ కథ నిరూపిస్తోంది. కరోనా లాక్ డౌన్ సమయంలో గ్రామానికి బలవంతంగా తిరిగి వచ్చిన పంకజ్ తాను హోం క్వారంటైన్ లో ఉన్న 28 రోజుల్లో ఒక్క క్షణం కూడా వృథా చేయలేదు. ప్రధానమంత్రి స్వయం సమృద్ధి కార్యక్రమం కింద చెక్క, పేపర్ బొమ్మలు తయారు చేయడం ప్రారంభించాడు. సోషల్ మీడియా ద్వారా తన ఉత్పత్తులకు మార్కెటింగ్ చేసుకున్నాడు. దానికి అద్భుతమైన స్పందన వచ్చింది. ఒక బొమ్మ తయారు చేయడానికి అతనికి రెండు నుంచి మూడు రోజులు పడుతుంది.



## చేపల వేట ద్వారా లక్షల్లో ఆదాయం

మధ్యప్రదేశ్ లోని బాలాఘాట్ జిల్లాకు చెందిన వేద్రం అనే రైతు స్వయం సమృద్ధ భారత్ కు ఒక చిహ్నంగా మారాడు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద అతను తన వ్యవసాయ భూమిలో ఒక చెరువు తవ్వి చేపల పెంపకం ప్రారంభించాడు. గత ఏడాది చేపల ఉత్పత్తి ద్వారా అతను రికార్డు స్థాయిలో రూ. 10 లక్షల ఆదాయం సంపాదించాడు. అంతకు ముందు అతను ఒక ప్రైవేటు కంపెనీలో పని చేస్తూ ఉండేవాడు. కాని అందులో ఏ మాత్రం భవిష్యత్తు లేదని గుర్తించాడు. గ్రామానికి తిరిగి వచ్చిన అతనికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహాయం అందింది. ఇప్పుడతను మొత్తం జిల్లాకే ఒక స్ఫూర్తిగా మారాడు. ■



### ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ

కోట్లాది మంది యువతకు నేషనల్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ ఒక వరం. ఉమ్మడి అర్హత పరీక్ష ద్వారా యువతకు బహుళ పరీక్షల బాధ తప్పుతుంది. ఎంతో విలువైన వనరులు, కాలం కూడా ఆదా అవుతాయి. పారదర్శకతకు కూడా ఇది పెద్ద ఉత్తేజం.



### రాజ్ నాథ్ సింగ్

ప్రధానమైన, సునిశితమైన స్థలాల్లో నౌకాదళం నౌకలు, విమానాలు మోహరించడం ద్వారా భారత నౌకాదళం ఉద్యమ స్ఫూర్తితో సేనల మోహరింపు సమర్థవంతంగా నిర్వహించింది. సాగర ప్రదేశాల్లో చైతన్యం పెంచడంలోను, మానవతా పూర్వకమైన సహాయం, సహాయ చర్యలు చేపట్టడంలోను ఈ మోహరింపు సహాయపడింది.



### అమిత్ షా

భారతదేశ పురోగతి, అభివృద్ధికి వెన్నెముక వంటి నిజాయితీపరులైన పన్ను చెల్లింపుదారులను సత్కరించేందుకు, సాధికారతకు శ్రీ మోదీ ప్రభుత్వం పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంది.

ప్రధాన మంత్రి  నరేంద్ర మోదీ సంకల్పం అయిన కనిష్ఠ ప్రభుత్వం, గరిష్ఠ పాలనకు చక్కని వేదిక కల్పించడంలో ఇది ఒక ముందడుగు.



### నితిన్ గడ్కరి

ఈశాన్య కారిడార్ అభివృద్ధి గౌరవనీయ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీజీ గరిష్ఠ ప్రాధాన్యత. రూ. 3000 కోట్ల మొత్తం వ్యయంతో 316 కిలోమీటర్ల నిడివి గల జాతీయ హైవే ప్రాజెక్టులతో మణిపూర్ కి ఇతర ఈశాన్య రాష్ట్రాలతో అనుసంధానత పెరుగుతుంది.



### నరేంద్ర సింగ్ తోమర్

కార్మికులకు ఉపాధి కల్పన మోదీ సర్కార్ కృత సంకల్పం. ఎంజిఎన్ఆర్ఇజిఎ కింద ఇప్పటి వరకురూ.170 కోట్లకు పైబడిన పనిదినాలు కల్పించడం జరిగింది. కేంద్ర సర్కార్ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఇప్పటివరకు రూ. 53,473 కోట్లకు పైబడిన నిధులు అందించింది.



### రవిశంకర్ ప్రసాద్

1000 రోజుల వ్యవధిలో గ్రామాలన్నింటికీ ఆప్టికల్ ఫైబర్ ఇంటర్నెట్ అందుబాటులోకి తెచ్చే పని డాట్ కు అప్పగించినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీజీ మీకు ధన్యవాదాలు. డిజిటల్ ఇండియా దిశను మార్చే కార్యక్రమం ఇది. మీరందించే స్ఫూర్తితో మేం అది పూర్తి చేస్తాం.



RNI No. :
DELTEL/2020/78829
September: 1-15, 2020


న్యూ ఇండియా
సమాచార్
పక్ష పత్రిక

RNI Registered No. DELTEL/2020/78829, Delhi Postal License No DL (S)-1/3546/2020-22 , WPP NO U (S)-94/ Provisionally, posting at BPC, MEGHDOOT BHAWAN, NEW DELHI-110 001 On 28, 29 advance Fortnightly (Publishing Date August 20, 2020, Pages 40)

#భారత్ కీ లక్ష్మి

# మహిళా విజేతలు

## ఆయా రంగాల్లో అగ్రస్థానం



**అయేషా అజీజ్**
**పైలట్**

#భారత్ కీ లక్ష్మి

- దేశానికి చెందిన అతి పిన్న వయస్కురాలైన పైలట్, కశ్మీర్ నుంచి తొలి పైలట్
- శిక్షణ సమయంలో సింగిల్ ఇంజన్ విమానాన్ని 200 గంటలు నడిపిన ఘనత సాధించారు.



**డాక్టర్ రువేదా సలామ్**
**ఐపిఎస్ అధికారి**

#భారత్ కీ లక్ష్మి

- వైద్యురాలు, కశ్మీర్ నుంచి తొలి మహిళా ఐపిఎస్ అధికారి
- తమిళనాడులోని చెన్నై, కోయంబత్తూర్ లలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వర్తించారు.
- 2018 సంవత్సరంలో తొలి మహిళ అవార్డు ప్రదానం



**దీపా కర్మాకర్**
**క్రీడాకారిణి**

#భారత్ కీ లక్ష్మి

- 52 సంవత్సరాల చరిత్రలో రియో ఒలింపిక్స్ లో పాల్గొనేందుకు అర్హత సాధించిన తొలి భారత మహిళ; 2015 ప్రపంచ జిమ్నాస్టిక్స్ చాంపియన్ షిప్ లో ఫైనల్స్ కు అర్హత సాధించిన తొలి భారత మహిళ
- రాజీవ్ గాంధీ ఖేల్ రత్న అవార్డుతో సత్కారం



**రాధికా మీనన్**
**నౌకాదళ అధికారిణి**

#భారత్ కీ లక్ష్మి

- భారత నౌకాదళంలో తొలి నేవీ కెప్టెన్
- "సాగరతలంలో అసాధారణ సాహస ప్రదర్శన 2016"కు గాను అంతర్జాతీయ మారిటైమ్ ఆర్గనైజేషన్ నుంచి ఇంటర్నేషన్ బ్రేవరీ అవార్డు



**సురేఖా యాదవ్**
**లోకో-పైలట్**

#భారత్ కీ లక్ష్మి

- ప్రయాణికుల రైలు నడిపిన తొలి మహిళా రైలు డ్రైవర్
- మహిళా సాధకులకు అందించే జిజావు పురస్కార్ (1998), సారథి అవార్డు సహా ఎన్నో అవార్డుల గ్రహీత



**మంజు**
**పోర్టర్**

#భారత్ కీ లక్ష్మి

- నార్త్ వెస్టర్న్ రైల్వే మొత్తంలో రాజస్తాన్ కు చెందిన తొలి మహిళా పోర్టర్
- ఆమెలోని శక్తి, సంకల్పాన్ని ప్రశంసిస్తూ డబ్ల్యుసిడి మంత్రిత్వ శాఖ నుంచి 2018లో "తొలి మహిళ" సత్కారం



**Published & Printed by: Satyendra Prakash**, DG, BOC on behalf of Bureau of Outreach and Communication | **Editor: Kuldeep Singh Dhatwalia**, PDG, PIB, New Delhi | Published from Bureau of Outreach and Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003 | **Printed at:** Infinity Advertising services Pvt.Ltd. FBD-One Corporate Park, 10th floor, New Delhi-Faridabad border, NH-1, Faridabad-121003 | **RNI No. : DELTEL/2020/78829**